## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:85 | ఆదివారం అక్టోబరు 19 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రశాంతంగా బిసి బంద్

## ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన

## బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు



2లో..

- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
- అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు

**హైదరాబాద్,అక్టోబర్18 :**
బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

## బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది

- పండగ ముందు బంద్ నిర్వహణపై ఆగ్రహం
- బస్సుల నిలిపివేతతో బస్టాండ్లలో పడిగాపులు



02

**హైదరాబాద్,అక్టోబర్18 :**
దీపావళికి ముందు బంద్ నిర్వహించడంపై ప్రయాణికులు భగ్గుమన్నారు. పండగ ముందు బస్సులు బంద్ ఏంటని నిలదీసారు. బంద్ చేస్తున్న నాయకులతో పలుచోట్ల వాగ్వాదానికి దిగారు. బస్సులు బంద చేస్తే గ్రామాలకు ఎలా వెళ్లాలని అన్నారు.

## తెలంగాణ ఉద్యమతరహాలో బిసి ఉద్యమం

- రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత
- ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత



02

**హైదరాబాద్,అక్టోబర్ 18 :**
తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

## తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

- అప్పుడే బిసిలకు రాజ్యాధికారం సాధ్యం
- బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్



2 లో

**హైదరాబాద్,అక్టోబర్18 :**
తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు.



## గతాన్ని మరచి మాట్లాడొద్దు

పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక

**లక్నో,అక్టోబర్18 :**
పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు.

2లో..



## దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు బాగా తెలుసు

- అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు

**హైదరాబాద్,అక్టోబర్ 18 :**
దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ,అక్టోబర్18 :**
ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు.

మిగతాద్ది 2 లో

## కుమురం భీం జిల్లాలో దారుణం..

## నిండు గర్భిణిని హతమార్చిన మామ



2 లో

## మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన

**హైదరాబాద్:**
మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన వచ్చింది. నిన్నటి వరకు 50 వేల దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు మరో 50 వేల దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ శాఖ అంచనా. ఒక్కో దరఖాస్తుకు మూడు లక్షల రూపాయలుగా నిర్ణయించారు. రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి.



## ఉద్యోగులకు సీఎం చంద్రబాబు దీపావళి కానుక

ఉద్యోగ సంఘాలతో చర్చల అనంతరం
1 డీఏ ప్రకటన
నవంబరు 1 తేదీ నుంచి
అమలయ్యేలా డీఏ చెల్లింపు
పోలీసులకూ 2 విడతల్లో 1 సరెండర్
లీవ్ చెల్లింపు
హెల్త్ కార్డుల పూర్తి స్థాయి అమలుకు
60 రోజుల్లోగా పరిష్కారం
ఉద్యోగుల చెల్లింపులకు ఇది
ఆరంభమే
పీఆర్సీ విషయం నేను చూసుకుంటా
రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ
భాగస్వాములే
ఉద్యోగ సంఘాలతో భేటీలో
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



2లో..

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన



2 లో

**హైదరాబాద్,అక్టోబర్ 18 :**
సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

## బిజెపి ద్వంద్వ నీతిని వీడాలి

## బిసి బిల్లు ఆమోదంపై స్పష్టత ఇవ్వాలి: పొన్నం



**హైదరాబాద్,అక్టోబర్ 18**
రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న భాజపాను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆమోదించినా ఎందుకు చట్టబద్ధత కల్పించరని అన్నారు. బిజెపి ఇక్కడ మద్దతు ఇస్తూ..కేంద్రంలో వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. ఈ ద్వంద్వనీతిని ప్రజలు నిలదీస్తారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బీసీ బంద్‌లో తెలంగాణ వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇందు కోసం కుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్రంలో బీసీ

# ప్రశాంతంగా బిసి బంద్

మొదటిపేజీ తరువాయి

బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెళిశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్

నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమతరహాలో బిసి ఉద్యమం

మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల

ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.

# ఉద్యోగులకు సీఎం చంద్రబాబు దీపావళి కానుక

మొదటిపేజీ తరువాయి

అమరావతి) : దీపావళి పండుగ వేళ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కానుక అందించింది. నవంబరు 1 నుంచి పెంచిన డీఏ చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు, మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దీనికి ప్రతీ నెలా రూ.160 కోట్ల వ్యయం అవుతుందని సీఎం వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పోలీసులకు సరెండర్ లీవుల్లో ఒక ఇంస్టాల్ మెంట్ క్లియర్ చేస్తాం. 2 విడతల్లో ఈ చెల్లింపులు చేస్తాం. ఈ ఏడాది నవంబరులో ఒక విడత, 2026 జనవరిలో మరో విడతను చెల్లిస్తాం. 1 సరెండర్ లీవ్ చెల్లింపుల నిమిత్తం రూ.210 కోట్లు వ్యయం అవుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డు పూర్తి స్థాయిలో అమల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. దీన్ని 60 రోజుల్లోగా పూర్తి చేసేలా కెబినెట్ సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ రిటైర్మెంట్ వరకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తాం. చైల్డ్ కేర్ లీవ్స్ వినియోగంలో వయోపరిమితి లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు క్లియర్ చేస్తాం. ఉద్యోగ సంఘాల భవనాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ చేస్తాం. ఉద్యోగుల అందరి గౌరవాన్ని మరింత పెంచేలా కొన్ని నామన్ క్లేచర్లను రీ డెజిగ్నేట్ చేస్తామని స్పష్టం చేశారు.

### గత పాలనలో ఉద్యోగులూ బాధితులే

గత వ్యవస్థలో రాష్ట్రంతో పాటు ఉద్యోగులు కూడా బాధితులుగా మారారు. కనీసం ఉద్యోగులు తమ అభిప్రాయాలను కూడా చెప్పుకోలేని పరిస్థితిని గత పాలకులు కల్పించారు. ఉద్యోగుల బాధలు నాకు అర్ధం అయ్యాయి. విధ్వంసాన్ని పూడ్చేందుకు 20 ఏళ్లు పడుతుందని చెప్పాను. ప్రతీ నెలా 1 తేదీనే ఉద్యోగులకు వేతనం చెల్లిస్తున్నాం, పెన్షన్ చెల్లింపులు చేస్తున్నాం

రూ.15,921 కోట్ల బకాయిలు ఉద్యోగులకు క్లియర్ చేశాం. గతంలో పెట్టిన బకాయిలను రూ.23,556 కోట్లను సిస్టంలో అప్ లోడ్ చేశాం. రూ.9,371కోట్ల పాత స్కీమ్ లకు యూసీలు ఇచ్చాం. సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తున్నాం. వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం. పీఆర్సీ విషయం నాకు వదిలిపెట్టమని ఉద్యోగులకు చెప్పాను. ఉద్యోగ సంఘాల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ ఉంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చిన అంశాలపై నిర్ణయం తీసుకుంటాం. దీపావళికి ఉద్యోగులకు శుభవార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో భేటీ అయ్యాను. 16 నెలలుగా అందిస్తున్న సుపరిపాలన ద్వారా మాత్రమే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయి. ఆర్టీసీ సహా కొన్ని శాఖల ఉద్యోగులు అందిస్తున్న సేవలు అద్వితీయంగా ఉన్నాయి. మళ్లీ ఈ రాష్ట్రం వెనుకబడకూడదనే ధ్యేయంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

### రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే

గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులందరికీ ఎక్కడా ఇబ్బంది కలుగ కూడదనే ప్రయత్నం చేస్తున్నాం. ఆర్ధిక అంశాలపై ఎలాంటి దాపరికం లేదు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞం చేస్తున్నాం. ఉద్యోగులతో కలిసే రాష్ట్రాన్ని తదుపరి అభివృద్ధి స్థాయికి తీసుకెళ్లగలం" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మరోవైపు సీఎంతో భేటీకి ఏపీఎన్జీవో, ఏపీజేఏసీ అమరావతి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, సచివాలయ ఉద్యోగ సంఘం సహా ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. అటు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది

మొదటిపేజీ తరువాయి

బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని కోరారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెప్పారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాసారు. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సిద్దిపేట, సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు.

# బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

మొదటిపేజీ తరువాయి

సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 23న మద్యం దుకాణాలకు ఎక్సైజ్ శాఖ డ్రా నిర్వహించనున్నారు. గౌడ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు ఎక్సైజ్ శాఖ రిజర్వేషన్లు కల్పించింది. యూపీ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి వచ్చి కూడా మద్యం దరఖాస్తులు చేసుకున్నారు.దరఖాస్తుల ద్వారా మూడు వేల కోట్ల పైగా ఆదాయం వస్తుందని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. ఏపీకి చెందిన మహిళ 150 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 67 వేల దరఖాస్తులను ఎక్సైజ్ శాఖ అధికారులు స్వీకరించారు.

# గతాన్ని మరచి మాట్లాడొద్దు

మొదటిపేజీ తరువాయి

పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

మొదటిపేజీ తరువాయి

జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది

దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# కుమురం భీం జిల్లాలో దారుణం.. నిండు గర్భిణిని హతమార్చిన మామ

మొదటిపేజీ తరువాయి

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలో దారుణం చోటు చేసుకుంది. గెర్రె గ్రామంలో రాణి అనే 9 నెలల గర్భిణిని ఆమె మామ సత్యనారాయణ హత్య చేశాడు. గొడ్డలి, కత్తితో నరికి ప్రాణాలు తీశాడు. సత్యనారాయణ కుమారుడు శేఖర్ అదే గ్రామంలో ఎదురింట్లో ఉండే రాణిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు. వేర్వేరు కులాలు కావడంతో శేఖర్ తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదు. ఈ క్రమంలో కుటుంబంలో కలహాలు చెలరేగాయి. దీంతో శేఖర్, తన భార్యతో కలిసి అత్తవారింట్లోనే ఉంటున్నాడు. శనివారం అత్తమామలతోపాటు శేఖర్ అడవికి వెళ్లినట్లు తెలుసుకున్న సత్యనారాయణ.. ఎవరూ లేని సమయం చూసి.. రాణిని దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి

అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఃఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

మొదటిపేజీ తరువాయి

అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# బీసీలంతా ఉద్యమాలు చేయవలసిన అవసరం వచ్చింది

- బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు మానుకోట పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18



మహబూబాబాద్ జిల్లా బీసీలంతా ఉద్యమాలు చేయవలసిన టైం వచ్చింది 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా బీసీల తలరాత మాత్రం మారడం లేదు బీసీలుగా మేము అడిగేది ఒకటే ఈ సమాజంలో మేమెంతో మాకు అంతే కావాలని డిమాండ్ చేస్తున్నాం 42% అసెంబ్లీ సాక్షిగా అధికారపక్షం ప్రతిపక్షం అన్ని పక్షాలు కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించినటువంటి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నటువంటి అగ్రకులాలకు సంబంధించినటువంటి వ్యక్తులు హైకోర్టులో పిటిషన్ వేస్తే వాపస్ తీసుకోమని కాంప్రమైజ్ చేయలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కాదా దీని వెనకాల ఎవరు హస్తం ఉంది దీని వెనకాల ఎవరు ఈ కపట నాటకం ఆడుతున్నారు ........ దేశాన్ని పరిపాలిస్తున్నటువంటి పార్టీ బిజెపి పార్టీ రోడ్డెక్కి మేము కూడా మద్దతిస్తున్నాం అని కపట నాటకాలు ఆడుతున్నారు అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెసు టిఆర్ఎస్ బిజెపి మదిలీస్ అన్ని పార్టీలు అసెంబ్లీ సాక్షిగా ఏకగ్రీవంగా తీర్మానం చేసినటువంటి తీర్మానం పార్లమెంటుకు పంపిస్తే చట్టం చేసి బలపరచవలసినటువంటి కేంద్ర ప్రభుత్వం కాపర్ నాటకాలు ఆడవద్దు బీసీలను పరీక్షించవద్దు ఒక బీసీ ప్రధానమంత్రి అయి ఉండి బీసీలకు సహకరించినటువంటి విధంగా ప్రవర్తించడం మంచిది కాదు అని హెచ్చరిస్తున్నాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల జీవితాలతో ఆడుకుందామని అనుకుంటే బీసీల ఓపిక నశించి తెగబడి ఎగబడితే తట్టుకోలేరు ఈ 42 శాతం కాదు రేపు జనరల్ సీట్లలో కూడా బీసీలు ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలు అందరూ ఏకమై రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తాం గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జేఏసీలుగా ఏర్పడి రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయవలసిన అవసరం ఉంది బీసీలరా మేలుకోండి ఇప్పటికైనా ఎవడిని అడుక్కోవలసిన అవసరం మనకు లేదు బీసీ సంఘాల ఐక్యవేదిక ద్వారా బీసీలను బీసీ సంఘాలను అందర్నీ ఏకం చేస్తాం మనకున్నటువంటి హక్కులను అన్నింటిని సాధించుకుందాం

# సామాజిక న్యాయం కోసం జరిగే బీసీల బంద్ కు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు

- జనాభా ప్రాతిపదికన పరిపాలనలో విద్యలో,ఉద్యోగాలలో, అవకాశాలు కల్పించాలి-
- గణపురం బిక్షపతి మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్షుల

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18




మహబూబాబాద్ జిల్లా లో ఈ సందర్భంగా స్థానిక జడ్పీహెచ్ఎస్ కంకరబోడు మహబూబాబాద్ పాఠశాలలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్షులు ఘనపురం బిక్షపతి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు వారి యొక్క జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఈరోజు బీసీ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును తెలుపుతున్నామని తెలిపారు. అంతేకాకుండా ఆర్థికంగా, సాంస్కృతికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రజలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి విద్యలో, ఉద్యోగాలలో, పాలనలో సమాన అవకాశాలు లభించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. మాలోతు. కోట్యానాయక్, ఉపాధ్యాయులు. ఎస్. సోమయ్య, పి.రమ, వి.మాధవి, అనీస్ ఫాతిమా, యం.ప్రసాద్, యం.వినీల ప్రియదర్శిని, ఏ.తిరుమలయ్య, జి. వెంకటేశ్వర్లు. ఆర్.సునీత, కె.శ్రీనివాస్, జి.ప్రసాద్. యం.నాగరాజు, యు.తిరుమల, బి. కృష్ణమూర్తి, ఇ.రవి, బి.విజయశ్రీ, ఏ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ చట్టం కోసం ఒత్తిడి తేవాలి బిసి జేఏసీ కమిటీ

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18






రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి తెలిపారు శనివారం మండలంలో బీసీ రిజర్వేషన్‌పై బీసీ సంఘాల బంద్ పిలుపుకు మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు 8 మంది కాంగ్రెస్ ఎంపీలు 8 మంది బీజేపీ ఎంపీలు బీసీ రిజర్వేషన్ కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి తెలంగాణాలో 52 శాతం ఉన్న బీసీలకు 42 శాతమైనా రిజర్వేషన్ కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషిచేయాలని అన్నారు అన్ని పార్టీలు అన్ని సంఘాలు ఒసీలతో సహా శనివారం బంద్‌కు పిలుపునిచ్చి అందులో పాల్గొనడం సంతోషకరమని అన్నారు తమ పార్టీ పక్షాన కూడా మద్దతు ప్రకటించడంతో పాటు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తాము సహకరించడానికి సిద్ధమని తెలిపారు కేవలం పార్టీల పరంగా రిజర్వేషన్ ఇచ్చి చేతులు దులుపుకుంటే సరికాదని చట్టంగా మారేంత వరకు ఎన్నికలు నిర్వహించ వద్దని చెప్పారు అలాగే అంతకు ముందు బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని వ్యాపార సముదాయాలను మూయించి వేయగా చాలా మంది దుకాణాలను స్వచ్ఛందంగానే మూసి వేశారు ఇక్కడ నాయకులు మీసం రాజం ఎడ్ల సందీప్ సింగారం దేవరాజు పిల్లి కిషన్ బట్టు రాజు మిర్యాల్‌కార్ శ్రీనివాస్ ఆకుల మురళీమోహన్ బాద రమేశ్ గాట్ల అనిల్ పిల్లి కిషన్ రామభీమేశ్వర్ దొమ్మాట నర్సయ్య బండారి బాల్‌రెడ్డి నంది కిషన్ కంచర్ల నర్సయ్య కానాపురం లక్ష్మణ్ అజీమోద్దీన్ హాజీబాబా ఎస్ కే సాహెబ్ ఎస్కే గౌస్ మెండే శ్రీనివాస్ యాదవ్ మానుక కుమార్ తదితరులు ఉన్నారు.

# సుజాతనగర్ పోలీస్ స్టేషన్ లో వార్షికోత్సవ తనిఖీ నిర్వహించిన డి.ఎస్.పి షేక్ అబ్దుల్ రెహమాన్

జనసముద్రం న్యూస్ అక్టోబర్: 18 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను శనివారం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు వార్షిక సందర్శనలో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ఆయన పరిసరాల పరిశుభ్రత సిబ్బంది పనితీరు ప్రజల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఆయుధాలు అలాగే రికార్డులను పరిశీలించి గతంలో పెండింగ్ లో ఉన్న 2009 2016 పాత కేసు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు తెలిపిన డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్ ఈ కార్యక్రమంలో సీఐ ఆర్ వెంకటేశ్వర్లు స్థానిక ఎస్సై ఎం రమాదేవి సిసిఐ ఏఎస్ఐ బాబురావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులను త్వరితగతిన విచారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో పరిష్కారం అందించాలని అలాగే పెండింగ్ కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టుకు నివేదికలు అందించాలని కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు న్యాయం అందించలేమని పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీట్స్ సస్పెక్ట్ షీట్స్ హిస్టరీ షీట్స్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు వారి ఫోటోలను వేలిముద్రలను అప్ డేట్ చేయాలన్నారు వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి అన్నారు సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సైబర్ నేరాలను అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ముఖ్య కూడళ్ళ వద్ద నిఘాను ముమ్మరం చేసి తప్పని సరిగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రాత్రిపూట గస్తీని ముమ్మరం చేయాలని గ్రామస్తులతో మమేకమవుతు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని వార్షిక తనిఖీ నిర్వహించిన డీఎస్పీ మహిళల భద్రతకు అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ మహిళల సమస్యల పట్ల వేగంగా స్పందించాలి అని వార్షిక తనిఖీ ల్లో భాగంగా సందర్శించారు సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి పోలీస్ స్టేషన్ యొక్క పరిసర ప్రాంతాలను పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న ప్రతి రికార్డును పరిశీలించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సీఐ ఎస్ఐ లను అడిగి తెలుసుకున్నారు రిసెప్షన్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి అని మహిళలు చిన్నారులు వృద్ధుల సమస్యలను సానుకూలంగా విని సామరస్యంగా వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు

# దీపావళి సంతోషం విషాదం కారాదు: హ్యూమన్ రైట్స్ సభ్యులు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...



కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్) పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు.దుకాణదారులు లైసెన్స్ కలిగి ఉండాలి,అగ్ని ప్రమాదం జరగకుండా ఫైర్ అలార%శీ%,ఫైర్ సిలిండర్,ఇసుక,వాటర్ అందుబాటులో ఉంచుకోవాలి.దీపావళి పండుగ సందర్భంగా సంతోష సంబరాల్లో భాగంగా చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు బాణసంచా కాలవటం ఆనవాయితీ.బాంబులు కాల్చేటప్పుడు కొంచెం దూరాన్ని పాటిస్తూ కాల్చాలి.పెద్దపెద్ద శబ్దాలు కలిగించే బాంబులు వలన చాలా నష్టం జరుగుతుంది.చిన్నపిల్లలు,గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి,వృద్దులకు,గర్భిణీ స్త్రీలకు చాలా ప్రమాదకరం.కావున తక్కువ శబ్దాలతో కలిగినటువంటి బాంబులను కాల్చలన్నారు.

# మధిర ఆర్ వి కాంప్లెక్స్ పరిధిలో కారు బైక్ డి ....

- మద్యం మత్తులో కార్ డ్రైవర్

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..



ఆగి ఉన్న బైక్ ను ఢీ కొట్టిన కారు..... కార్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు చెబుతున్న ప్రజలు ....కారు.... ప్రమాదానికి కారణమైన .... కారు అదృశ్యం.....కారు గానీ బైక్ కి తగలకుండా ఉన్నట్లయితే ఆర్ .వి.కాంప్లెక్స్ పరిధిలోకి దూసుకొని పోయేదేనని .... పెద్ద ప్రమాదం తప్పిందని.... బైక్ పై ఉన్న అతనికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు...

# బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్...

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..




బిసి సంఘాలు 2025 తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. బిసి సంఘాలకు మద్దతుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలపడంతో మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు బందులో పాల్గొని బీసీ సంఘాల వారికి మద్దతుగా నిలిచారు ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ... బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సంఘీభావం వ్యక్తం చేస్తుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ ల విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు అని బీసీలకు 42% రేజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం రాజకీయాలు ఎన్నికల వరకే, రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉంది. రాహుల్ గాంధీ గారి ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఎనలేని కృషి చేస్తున్నారు. బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలోని నాయకులు సిపిఐ, గౌడ, యాదవ, సాకలి, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాంపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహం ధ్వంసం పై ఆందోళన

జన సముద్రం న్యూస్ కీసర ప్రతినిధి



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి శ్రీరామాలయం వద్ద హనుమాన్ విగ్రహం, చేతిని గదను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఘటన స్థలాన్ని కీసర పోలీసులు చేరుకొని చుట్టుపక్కల ఉన్న సిసి ఫుటేజ్ ని పరిశీలించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో యువజన సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. సమగ్ర విచారణ చేసి, దుండగులను శిక్షించాలని కోరారు.

# వరుసగా రెండోసారి మండల స్థాయి స్కూల్ ఆటలపోటీలలో ఛాంపియన్లు గా శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల అరుదైన ఘనత!

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...




ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన 2025-26 మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటుతూ మరోసారి తమ సత్తాను చాటారు. అన్ని విభాగాలలో ఆధిపత్యం చాటిన శ్రీనిధి స్పోర్ట్స్ టీములు క్రింది విజయాలను సాధించాయి 1. జూనియర్ గర్ల్స్ కబడ్డీ ప్రథమ స్థానం 2. సీనియర్ గర్ల్స్ కబడ్డీ ప్రథమ స్థానం 3. జూనియర్ బాయ్స్ కబడ్డీ ప్రథమ స్థానం 4. జూనియర్ బాయ్స్ వాలీబాల్ ద్వితీయ స్థానం 5. సీనియర్ బాయ్స్ ఖో-ఖో ద్వితీయ స్థానం 6. జూనియర్ బాయ్స్ ఖో-ఖో ద్వితీయ స్థానం సాధించి ప్రతీ విభాగంలో శ్రీనిధి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ముందంజలో నిలిచి. పాయింట్ల ఆధారంగా ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ ట్రోఫీని మరోసారి సొంతం చేసుకుంది . గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం వరుసగా రెండోసారి ఛాంపియన్స్ గా అవతరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఘనమైన అభినం

# రాంపల్లి గుడి వద్ద కరాటే కళ్యాణి నిరసన

జనసముద్రం న్యూస్ కీసర ప్రతినిధి



కీసర పిఎస్ పరిధిలోని రాంపల్లి రామాలయం వద్ద హనుమాన్ విగ్రహం చేతిని, గదను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం కరాటే కళ్యాణి రామాలయంలోని హనుమాన్ విగ్రహాన్ని సందర్శించారు. ఆమె మాట్లాడుతూ.. హిందూ దేవాలయాలపై దాడులను తీవ్రంగా ఖండించారు. తక్షణమే హనుమాన్ విగ్రహం పై దాడి చేసిన దుండగులను అదుపులోకి తీసుకొని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఆర్టిఐ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**

**జనసముద్రం న్యూస్, కోహెడ, అక్టోబర్ 18: ( కోహెడ ప్రసాదరావు)**
ఆర్.టి.ఐ చట్టం ద్వారా తగిన సమాచారాన్ని త్వరితగతిన అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. ఈ చట్టం క్రింద వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన తగిన జవాబు అందించాలని ఆయన అధికారులను కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం - 2005 ( ఆర్.టి.ఐ చట్టం 2005) గూర్చి జిల్లాలోని అన్ని శాఖల పి ఐ ఓ అధికారులకు జిల్లా



అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం అనేది పౌరులకు ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కును కల్పించే ఒక చట్టం అని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా పౌరులు ప్రభుత్వ సంస్థలకు జవాబుదారీగా ఉండేలా చేయడం, అవినీతిని అరికట్టడం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం దీని ముఖ్య లక్ష్యాలుగా ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఏ సెక్షన్ ద్వారా అర్జిదారులకు జవాబు ఇవ్వాలో ప్రతి అధికారి తెలుసుకోవాలనీ సూచించారు. శాఖల వారీగా ఆర్ టి ఐ అప్లికేషన్ లు పెండింగ్ ఉండకుండా త్వరితగతిన అర్జిదారులకు అడిగిన సమాచారాన్ని పారదర్శకంగా నిర్ణీత సమయంలో అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.టి.ఐ చట్టం కు సంబంధించి పిఐఓ అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఆర్.టి.ఐ చట్టం 2005 సమర్థవంతంగా అమలు దిశాగ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్, ఎంసిఎచ్ అర్ డి రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికా సదనంలో దీపావళి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18 ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18**
మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి ఎస్. షాలిని శనివారం స్థానిక బాలికల వసతి గృహాన్ని (బాలసేవాసదన్) మరియు బాలుర వసతి గృహంను( చిల్డ్రన్ హెూమ్) సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు సరైన సమయానికి ఆహారాన్ని అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తవి సూచనలు చేశారు. పిల్లలకు అందుతున్న




సౌకర్యాలను గురించి వసతిగృహ సూపరింటెండెంట్ ధనలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం న్యామూర్తి పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బాలికలు తాము దీపావళిపండుగ జరుపుకోవాలనుకుంటున్నామనే కోరికను న్యాయమూర్తి ఎదుట వెలిబుచ్చగా స్పందించిన న్యాయమూర్తి వెంటనే తన సిబ్బంది ద్వారా బాలుర మరియు బాలికలకు వారివారి వసతి గృహాల్లో కాకర పువ్వత్తులు, భూ చక్రాలు, మతాబులను తెప్పించారు. అంతేకాకుండా న్యాయమూర్తి స్వయంగా బాలికలతో కలిసి వాటిని వెలిగించి వారితో సరదాగా కాసేపు గడిపారు. బాలికలకు స్వీట్లు చాక్లెట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ కాకరవత్తులను భూ చక్రాలను కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్స్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నిరసన ర్యాలీ

- **బీసీ లను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు - మాజీ ఎమ్మెల్సీ చర్లపల్లి సీతారాములు**
- **ఉద్యమాలతోనే బీసీ ల 42% బిల్లు సాధ్యం కేజీ కేస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ**
- **బీసీ బిడ్డలు రోడ్లపైన వంటా వార్పు కార్యక్రమానికి సిద్ధం కావాలి - సమ్మిగౌడ్ చిలువేరు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పటికీ బిజెపి పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్స్ మాత్రం రాత్రి అనుకొని తెల్లారి పార్లమెంట్లో పెట్టి అమలు



చేశారని బీసీ రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని అన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం. వి. రమణ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు. ఈరోజు రాష్ట్ర బంద్ జయప్రదంగా జరిగిందని పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే కాలంలో బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బీసీ బిడ్డలు 60% పైబడి ఉండి కూడా గత కొన్ని దశా బ్దాలుగా సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా అన్నీ అంశాలలో అణిచివేయబడుతున్న బీసీ వర్గాల ప్రజలు ఇప్పటికయినా రాజకీయ పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా పోరాడి మనమేంతో మనకంత వాటాను దక్కించుకోవాలని అన్నారు..పార్టీపరంగా ఇచ్చే రిజర్వేషన్ లు మనకు శాశ్వత%శీ% కాదనీ రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడల్లో మనము పావులు కావొద్దని,మనము అడిగే 42% రిజర్వేషన్ న్యాయపరమైన, రాజ్యాంగ%శీ% లో పొందుపరిచబడిన విషయమని అన్నారు.. 10% ఈ డబ్ల్యూ సి కోటా రిజర్వేషన్ తోనే 50% రిజర్వేషన్ ఎత్తివేత క్రాస్ అయ్యిందని,ఆ రోజుతోనే 110% రిజర్వేషన్ లో మన భారత రాజ్యాంగ వ్యవస్థ,మనము ఉన్నామని ఇది కోర్టు లు గుర్తించాలని అన్నారు.. 78 ఏళ్ళ స్వతంత్ర భారతం లో 60% పైబడి ఉన్న బీసీ బిడ్డలు ఇంకా అరువులు జాసిబిఆర్ అడుక్కునే పరిస్థితి రావడం డియర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యంగానికి కూడా మచ్చ అని అన్నారు..రాజ్యాధికారం తోనే దేశం లో సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరుగుతుందని అప్పుడే భారత రాజ్యాంగ వ్యవస్థ విలువ పెరుగుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, జీఎంపీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మా, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, సీఐటీయూ నాయకులు జి నరేష్, మరియు వివిధ రాష్ట్ర వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందండి

- **జిల్లా అదరపు కలెక్టర్ గారీమ అగర్వాల్**

**జన సముద్రం న్యూస్, కోహెడ, అక్టోబర్ 18: (కోహెడ ప్రసాదరావు)**
ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) గరిమ అగర్వాల్ కోరారు. సిద్దిపేట జిల్లా కొమరవెల్లి పీహెచ్సీ ని శనివారం ఆమె ఆకస్మికంగా సందర్శించి, వైద్య సేవలు అందుతున్న తీరు పరిశీలించారు. పిహెచ్సిని తనిఖీ చేసి హాజరు, ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరన రిజిస్టర్లను పరిశీలించారు.రోగులతో సంభాషించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా



తీశారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి, ఆస్పత్రిలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు , మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

# కులాల చైతన్య వేదిక 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం బంద్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18**



42 శాతం బిసి రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, టిడిపి, జనసేన, సిపిఐ, బిఎస్పీ, ఎంఆర్పీఎస్ మరియు బహుజన కులాల చైతన్య వేదిక (బిసి ఎస్సీ ఎస్టీ) ల ఆధ్వర్యంలో నాయకులు పార్టీలలో ఉన్న ఉన్నత వర్గాల నాయకులు కూడా అందరూ బిసి బంధుకు మద్దతుగా సైనిక్ పురి చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించి వ్యాపార షాపులు బందు చేపిస్తూ నేరేడ్ మెట్ చౌరస్తా లో బాబూజగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఆనంద్ బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి మల్కాజిగిరి చౌరస్తాలో ధర్నా నిరసన అలాగే బిసి రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టి బొమ్మ దహనం చేసి ప్రసింగిచడం జరిగింది

# అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్

**జన సముద్రం న్యూస్, కోహెడ అక్టోబర్ 18: (కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో శనివారం అఖిలపక్షం పార్టీల నేతృత్వంలో బందుపాటించారు.కోహెడ మండల కేంద్రంలో అఖిలపక్షం పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, బిసి సంఘాల జేఏసీ స్వచ్ఛంద సంస్థల నేతృత్వంలో ఈ బంద్ జరిగింది బిసిలకు 42%శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు జరగాలని కోరుతూ తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బందు పిలుపు మేరకు కోహెడ మండల కేంద్రంలో వ్యాపార వాణిజ్య సంస్థలతో పాటుగా స్కూళ్లు కాలేజీలు బ్యాంకులు బందు పాటించి సంఘీభావం తెలిపారు. మండల కేంద్రంలోని పురవీధుల్లో అఖిలపక్షం నాయకులు బిసిలకు 42%శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు జరగాలని నినదించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా బందు నిర్వహించుకొనెల కోహెడ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిచారు.

# భీమారంలో బీసీ బంద్ విజయవంతం

- **భీమారంలో ర్యాలీ నిర్వహించిన బీసీ జేఏసీ నాయకులు**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18:**



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ భీమారం మండలంలో విజయవంతమైందని భీమారం మండల బీసీ జేఏసీ నాయకులు అన్నారు, భీమారం మండల వ్యాప్తంగా వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, బ్యాంకులు, తెలంగాణ రాష్ట్ర బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు అన్నారు, భీమారం మండల బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కులకై బీసీలు ఏకతాటిపైకి రావడం చాలా అభినందనీయమని, ఇదే స్ఫూర్తిని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు కొనసాగించి, ముందుకు వెళ్లాలని అన్నారు, ఈ కార్యక్రమంలో భీమారం మండల బీసీ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42 శాతం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

- **బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**
- **బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్**



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.18) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
స్థానిక సంస్థల ఎన్నికల లో రిజర్వేషన్లకు కోసం బీసీల హక్కుల కోసం బీసీ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చిన బిసి బంద్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బీబీనగర్ మండల కేంద్రంలో పోచంపల్లి చౌరస్తా వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి,బీసీ బంద్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమురి ప్రభాకర్ వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం కామారెడ్డి డిక్లరేషన్ చేసింది.బీసీల ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.రెండు సంవత్సరాలు అయినా స్థానిక ఎన్నికలు జరగక పోవడంలో అభివృద్ధి వెనకబడింది.బీసీల 42% రిజర్వేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది.రాజ్యాంగపరంగా మాకు రావలసిన బీసీల 42 % కోట రిజర్వేషన్ వెంటనే అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు బానోత్ బాల్య నాయక్,మండల కార్యదర్శిలు మోటె మహేష్,రాంపల్లి రేణుక,గాడి రమేష్,కడెం పాండురంగం,పంజాల ప్రవీణ్ గౌడ్,కసగొని వంశీ గౌడ్,కోతి ప్రదీప్ గౌడ్,బర్మా గణేష్,అభిలాష్,నకీర్తి శ్రీకాంత్ ముదిరాజ్,నకీర్తి కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# బీసీలకు 42 శాతం కేటాయించాలని ఆందోళన

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.18) జనసముద్రం న్యూస్**





ఘట్కేసర్ ఉమ్మడి మండలంలో బిసి బంధు ప్రశాంతంగా జరిగింది.బిఆర్ఎస్,బిజెపి,టిడిపి పార్టీల నాయకులు బిసి రిజర్వేషన్ల అమలు కోసం బందులో పాల్గొన్నారు.బీసీ లకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బీసీలను మోసం చేస్తున్నారంటూ ప్రజలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారంటూ హామీలను నెరవేర్చకుండా,పార్లమెంట్ లోని 9వ షెడ్యూలు లో చేర్చకుండా బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అన్నారు.బిసి లకోసం పార్లమెంట్లో మద్దతు ఇవ్వడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఘట్కేసర్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ బిజెపి అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,నాయకులు బండారి అంజి గౌడ్,సారా శ్రీనివాస్ గౌడ్,డొంకని బిక్షపతి గౌడ్,వేముల సంజీవ గౌడ్,బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో విజయవంతంగా బందు చేసిన అఖిలపక్షం నాయకులు...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట బీసీల 42% రిజర్వేషన్ అమలు పరచాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న బంద్ లో భాగంగా బయ్యారం మండలం కొత్తపేట-గంధం పల్లి గ్రామంలో ఈ రోజు అఖిలపక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విజయవంతంగా బందు కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ , సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండారు ఐలయ్య మాదంశెట్టి నాగేశ్వరరావు ,టిడిపి మండల అధ్యక్షుడు వడ్లమూడి కోటేశ్వరరావు గార్లు మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్ల సాధనకై జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు స్థానిక అఖిలపక్ష పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో అన్నీ రాజకీయ పార్టీ నాయకులు ప్రతి



కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారని సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలి అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రేవంత్ రెడ్డి ని ఈ విషయంలో అభినందిస్తున్నామన్నారు. బీసీల 42% రిజర్వేషన్లకు తెలంగాణలో అన్ని పార్టీల, సంఘాల సంపూర్ణ మద్దతు ఉన్నది. బిజెపి పెద్దలు కూడా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించారని కావున బీజేపీ రాష్ట్ర పెద్దలు సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడిన పార్లమెంట్లో చట్టం తీసుకురావాలి. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ 42% బీసీ ల రిజర్వేషన్ల సాధనలో భాగస్వామ్యమై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని 50% అనే రిజర్వేషన్ల నిబంధన తొలిగిపోతే , ఎస్సీ ఎస్టీ బీసీ లకు జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల పెంపు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కారుబోతుల రామ్మూర్తి, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు బొమ్మ కంటి రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, చల్ల కృష్ణ, కొలిపాక రవి, బోడ సాయి,భూక్య శ్రీను, బుర్ర దుర్గారావు, మాచర్ల చుక్కయ్య, దార రఘు పతి, పసుపులేటి సతీష్ ,భూక్య పంతులు, కొండ సంతోష్, పాపారావు, సాంబ, భాస్కర్, అజయ్, లాలయ్య, ముక్కర రాంబాబు, నాగ వంశీ, మేడ వెంకన్న, ప్రశాంత్, ఉన్నం రావయ్య, పార్థు, తదితరులు పాల్గొన్నారు.

## బిజినాపల్లి మండల కేంద్రంలో తెలంగాణ బిసిబంద్ విజయవంతం.

- బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించేవరకుపోరాటం ఆగదు.
- అఖిలపక్ష, బిసి జెఎసి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్.



జన సముద్రం న్యూస్ 18 బిజినపల్లి

బిజినపల్లి మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో బిసి జెఎసి, అఖిలపక్ష,బహుజన ప్రజాసంఘాల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వాణిజ్య,వ్యాపార సంస్థలు, ప్రైవేట్ విద్యాలయాలు బంద్ చేయడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు మాట్లాడుతూ బిసి లకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని తెలంగాణ బంద్ బిసిల హక్కు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలన్నారు, బిసి లను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం,రాజకీయ,విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని,ఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం,ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగస్వాములై కలిసికట్టుగా బిసిల రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కుల సంఘాల నాయకులు, మరియు అన్ని పార్టీల కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు. ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ,సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బీసీ బంద్

జనసముద్రం న్యూస్ వెంకటాపురం, అక్టోబర్ 18:

తెలంగాణ రాష్ట్ర బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బీసీ బంద్ విజయవంతంగా సాగింది. వెంకటాపురం మండల కేంద్రంలో పెరిక సంఘం, వాడ బలిజ సేవా సంఘం, కాపు సంఘం మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో శివాలయం నుండి కనకదుర్గమ్మ గుడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో ప్రధాన రహదారిపై బైఠాయించి మూడు గంటలపాటు నిరసన తెలిపారు. బీసీలకు 52 శాతం జనాభా ఉన్నప్పటికీ రిజర్వేషన్లు సరైన స్థాయిలో ఇవ్వకపోవడం అన్యాయం అని బీసీ



నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ తీర్మానం ఉన్నప్పటికీ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల వల్ల రిజర్వేషన్లు అమలు కాలేదని తెలిపారు. మాకు రావాల్సిన హక్కులు ఇవ్వాలని, ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ బంద్‌కు బీజేపీతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మద్దతు తెలిపారు. బంద్ శాంతియుతంగా జరగడానికి పోలీస్ రక్షణ కల్పించిన ఎస్సై కొప్పుల తిరుపతిరావు మరియు సిబ్బందికి బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిడెం మోహన్ రావు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొల్లె సునీల్, మండల ఉపాధ్యక్షులు తోట సతీష్, సెక్రటరీ కోకిల శ్రీను, వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్, ప్రతినిధి తోట మల్లికార్జునరావు, జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, యువనాయకులు కొక్కురి ముత్యాలరావు, బానారి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది.

- బీసీ బిల్లులు ఆమోదింపజేసి, బీజేపీ నేతలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలి
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





జన సముద్రం న్యూస్ అక్టోబర్. 18.నల్గొండ. జిల్లా. దేవరకొండ

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు నేడు దేవరకొండ పట్టణంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.బీసీ.రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం.రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది.రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి.ఎనలేని కృషి చేస్తున్నారు.బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి.భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలనే అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది. ఆ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టింది. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసింది. ఇది బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం : విద్యార్థి జేఏసీ

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18:

అగ్రవర్ణాలు చేస్తున్న కుట్రలో భాగంగా బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టులో వ్యతిరేకంగా కేసు వేయటం వల్ల,తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ జెఎసి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన బంద్లో భాగంగా మంచిర్యాల జిల్లాలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతం అయింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42% శాతం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు, రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ హైకోర్టులో కేసు వేయడం వల్ల కోర్టు స్టే ఇవ్వడం జరిగింది,హై కోర్టు ఇచ్చిన స్టే ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ సంఘాలు అందరు ఒక్కటై



చేపట్టిన బంద్ నీ మంచిర్యాల జిల్లాలోని ఐక్య విద్యార్థి సంఘాలు జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల మూసి వేపించి విద్యార్థులతో తరగతి గదులు బహిష్కరించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలకు 42% శాతం రిజర్వేషన్లు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టు కేసుల ద్వారా నిలుపుదల చేయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు.దీని వెనక అన్ని పార్టీల్లో ఉన్న అగ్ర కుల నాయకత్వం ప్రమేయం ఉందని అన్నారు, బీసీ లకు నిజాయితీగా రావాల్సిన రిజర్వేషన్లు వచ్చేంత వరకు బీసీ సంఘాలు చేపడుతున్న ఉద్యమానికీ ఐక్య విద్యార్థి సంఘాల పూర్తి మద్దతు ఉంటుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ ఛైర్మెన్ చిప్పకుర్తి శ్రీనివాస్,బీసీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ,టీబీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేశ్,బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పురేళ్ళ నితీష్,వీజేఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సల్మాన్, బీసీ విద్యార్థి జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకులు తాళ్ల హరీష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు నస్పూరి అఖిల్,విద్యార్థి జేఏసీ నాయకులు అవునూరి వేణు మరియు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం 42% బీసీలకు రానివ్వకుండా అడ్డుపడుతుంది

- వేముల మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.18)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రాకుండా అడ్డుపడుతుందని కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం తలుచుకుంటే ఐదు నిమిషాల్లో బీసీలకు 42 శాతం వస్తుందని కావాలని కాలయాపన బిజెపి ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు.బీసీలకు 42 శాతం కేటాయించాలని ఘట్కేసర్ లోని ప్రజలందరూ స్వచ్ఛందంగా షాపింగ్ మాల్స్,హోటల్స్,దుకాణాల సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ చేశారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే బీసీలకు 42 శాతం రాకుండా అడ్డుపడుతుందని త్వరలోనే బిజెపి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్తామని ఘాటుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,సీనియర్ నాయకులు బొక్క ప్రభాకర్ రెడ్డి,మెడబోయిన వెంకటేష్,బర్ల రాధాకృష్ణ,బర్ల దేవేందర్,కడుపొల్ల మల్లేష్,బాల్రాజ్ యాదవ్,నర్రి శ్రీశైలం,బబ్లు తదితరులు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీల బంద్ కు మద్దతు తెలిపిన ఎస్టిపిపి, బిసి ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్, కలిసి వచ్చిన ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్లు,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీల బంద్ కు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ బిసి%ఓ% ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ తమ పూర్తి మద్దతు తెలపడం జరిగిందనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ కెవి శ్రీనివాసరావు తెలియజేశారు. అలాగే ఎస్సీ , ఎస్టీ అసోసియేషన్ సభ్యులు కూడా బీసీల బంద్ కు పూర్తి సహాయ సహకారాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలసి ఎస్టిపిపి జిఎం. శ్రీ ఎం నరసింహారావు కు తమ డిమాండ్లను తెలియజేస్తూ మెమోరాండంను సమర్పించడం జరిగింది. దశాబ్దాలుగా బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందడం లేదని దానివల్ల బీసీలు అన్ని రకాలుగా నష్టపోయారని తెలియజేశారు. బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ బీసీ సంఘాల నిరంతర కృషి , అనేక ఉద్యమాల ఫలితంగా ప్రస్తుత



గవర్నమెంటు బీసీలకు ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొంతమంది నాయకులు కోర్టులో పిటిషన్ వేయడం ద్వారా బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బీసీలు రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్నా కూడా రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల్లో తగిన విధంగా లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా నేటి బంద్ మన బీసీ వర్గాల ఆత్మగౌరవంతో పాటు, దామాషా పద్ధతిన చట్టసభల్లో రాజ్యాంగ పదవులు సాధించడం భవిష్యత్తులో బీసీల రాజ్యమే ధ్యేయంగా ముందుకు కదలాలని కోరడం జరిగింది. అలాగే ఈ బీసీల బంద్ కి ఎస్టిపిపి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్లు కూడా తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం(పిసిఎస్) చీఫ్(ఓ%ఓ%ఎం) శ్రీ మదన్మోహన్ , ఎస్టిపిపి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీ జి శ్రీనివాస్ , సింగరేణి ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ డి. పంతులా , ఎస్టిపిపి ఎస్సీ లైసెనింగ్ ఆఫీసర్ శ్రీ వెంకటయ్య , డీజీఎం(వాటర్ సిస్టమ్స్) శ్రీ జనగామ శ్రీనివాస్ , డిజీఎం(ఆపరేషన్స్) శ్రీ సంతోష్ కుమార్ , బీసీ, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## బీసీ బంద్ కు పద్మశాలి సంఘం మద్దతు..

- ప్రజా కోర్టులో బిజెపిని నిలబెట్టి బీసీ రిజర్వేషన్ 9వ షెడ్యూల్లో చేర్చడమే పరిష్కారం...
- బీసీలకు 42 %రిజర్వేషన్లు కల్పించాలి....




జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా ప్రతిపాదికన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం రిజర్వేషన్ను హైకోర్టు స్టే ఇచ్చి రద్దు చేయించింది.దీనిని వెంటనే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ చేసి స్థానిక సంస్థల్లో అదేవిధంగా అసెంబ్లీ పార్లమెంట్ శాసనసభల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుపరచాలని, 42%బిసి బిల్లు విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వాలు, కోర్టులు సృష్టిస్తున్న అడ్డంకులకు వ్యతిరేకంగా కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిరందాస్ ధనంజయ, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి, ఉపాధ్యక్షులు బాల్ లింగం ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్ ..కోశాధికారి బింగి రాములు. పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ అర్బన్ కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులు అమృతం ఆంజనేయులు, జిగిని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి చేరిన మావోయిస్టు నేత మృతదేహం

- కన్నీటి పర్యంతమైన గ్రామం
- అంత్యక్రియల పాల్గొన్న అన్ని పార్టీల నేతలు

**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 18: (కోహెడ ప్రసాదరావు)**




చత్తీస్గడ్ అంబుజ్ మాడ్ లో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యులు ఖాతా రామచంద్రారెడ్డి ఇలియాస్ రాజు మృతదేహం స్వగ్రామం సిద్దిపేట జిల్లా కోహెడకు శనివారం చేరుకుంది. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా చత్తీస్గడ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వ బలగాల గాలింపుల్లో సెప్టెంబర్ 22న అంబుజ్ మాడ్ లో జరిగిన ఎన్కౌంటర్ లో కట్ట రామచంద్రారెడ్డి ఏలియాస్ ఖాతా రామచంద్రారెడ్డి ఎలియాస్ రాజు మృతి చెందిన విషయం తెలిసింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన ఖాతా రామచంద్రారెడ్డి ప్రభుత్వం ఉపాధ్యాయుడిగా మండలంలోని వరికోల్ గ్రామంలో పనిచేస్తున్న సమయంలో సుమారు 30 సంవత్సరాల క్రితం మావోయిస్టు భావజాలానికి ఆకర్షతుడై అజ్ఞాతంలోకి వెళ్ళాడు. అప్పటినుండి మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ అంచాలంచలిగా కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగారు. ఈయన భార్య సహితం మావోయిస్టు ఉద్యమంలో పాల్గొని గత కొన్ని ఏళ్ల క్రితం ప్రభుత్వానికి లొంగిపోయి సాధారణ జీవితం గడుపుతున్నది. సెప్టెంబర్ 22న జరిగిన ఎన్కౌంటర్లో రామచంద్ర రెడ్డి మృతిచెందగా ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తూ హైకోర్టులో కేసు వేయడంతో ఎన్ని రోజులుగా మృతదేహం రావడంలో ఆలస్యం జరిగింది. శనివారం ఆయన మృతదేహం గ్రామంలోకి తరలించగానే, కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కంటతడి పెట్టారు. మండలంలోని వివిధ పార్టీల నేతలు, ఆయన చిన్నప్పటిసహచర మిత్రులు, స్నేహితులు కడసారి చూపు కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంత్యక్రియల పెద్ద సంఖ్యలో జనం పాల్గొన్నారు. పీడిత తాడిత వర్గానికి ఎనలేని కృషి చేసి పలువురు కీర్తించారు.

# ప్రజా కోర్టులో బీజేపీ ని నిలబెట్టి బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడమే పరిష్కారం

- బిసిలకు 42% రిజర్వేషన్లలను కల్పించాలి
- బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి బీజేపీ విధానాలు నశించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

**జన సముద్రం న్యూస్ అక్టోబర్. 18నల్గొండ జిల్లా. దేవరకొండ**





బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జె.ఎ. సి బంద్ పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలో వ్యాపార, ప్రజా రవాణా, విద్య, బ్యాంకింగ్ అన్ని రకాల సముదాయాలను సిపిఐ ఆధ్వర్యంలో బంద్ బందు నిర్వహించి అనంతరం 167 వ జాతీయ రహదారిపై జరిగిన బంద్ లో పాల్గొని ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.బిసి. రిజర్వేషన్లను కేంద్రప్రభుత్వం 9వ షెడ్యుల్లో చేర్చాలని, బిసిలకు 42% రిజర్వేషన్లలను కల్పించాలని బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని.ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు.ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సిపిఐ, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు, పందుల యాదయ్య,నీలా వెంకటయ్య,ఏఐ ఎస్ ఎఫ్.డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, పాత్లావత్ గోపి, లింగంపల్లి వెంకటయ్య, జూలూరి జ్యోతిబస్, తోటపల్లి నగేష్, ఎండి మైనొద్దీన్,ఏషామోని మల్లేష్, శ్రీపతి భూపాల్ రెడ్డి, ఎరుకలి పుల్లయ్య, కాటం గోవర్ధన్, మద్ది, మావిళ్ల వెంకటయ్య, సతీష్,దాసరి రమేష్, తదితరులు వున్నారు

# బీసీ బంద్ విజయవంతం. ....... బీసీ జాక్

- బీసీ 12% రిజర్వేషన్ సాధించేవరకు ఐక్యతగా పోరాడుదాం...
- బిసి 42 శాతం కల్పించాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో బీసీ బంద్..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,.:**



బీసీ రిజర్వేషన్లకు తెలంగా ఉన్న వర్గాలపై పోరాటం నిరంతరంగా చేయాల్సిన అవసరం ఉందని వివిధ పార్టీల బీసీ నాయకులు అన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా బిసి సమన్వయకర్త మెరుగు మధు, మాటూరి అశోక్ ల ఆధ్వర్యంలో బిసి జేఏసీ బంద్ సందర్భంగా బిజెపి, కాంగ్రెస్,టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం బీఎస్పీ దళిత సంఘాలు, మైనార్టీ సంఘాలు, బంద్ లో పాల్గొని విజయవంతం చేశారు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిపాముల బాబురావు కార్యక్రమానికి హాజరైన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీసీలందరు సహకారంతో రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన బాధ్యత మన సమాజం పైన ఉందని తెలిపారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయపరమైన చిక్కులు తరుగుతే బీసీ సమాజానికి రిజర్వేషన్లు అదే అవకాశం ఉందని చెప్పారు. సంక్షేమ శాఖ మరియు ఫైనాన్సు కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ ఒంద్రు శోభారాణి మాట్లాడుతూ రిజర్వేషన్ సాధించేవరకు తీసుకురా ఐక్యంగా నిలవాలి అన్నారు. టిఆర్ఎస్ నాయకులు పెంట నరసింహ, అధీకం లక్ష్మీనారాయణ గౌడ్, మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రం లలో అధికార పార్టీ నాయకులకు బిసి రిజర్వేషన్ పై చిత్తశుద్ధి ఉండాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక%శీ%గా పనిచేస్తున్న వారందరినీ హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ తంగళ్ళపల్లి రవికుమార్,బర్రె జహంగీర్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలారాజు, సేవల అధ్యక్షుడు శ్యామల రవీందర్ అబెద్ , , సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహాచారి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాయ దశరథ, కూర వెంకటేష్, రత్నపురం బలరాం, ఏవి కిరణ్, ఎశాల అశోక్,ఎనబోయిన ఆంజనేయులు, బీసీ సంఘాల ప్రతినిధులు కొత్త నరసింహస్వామి, సభను కారు వెంకటేష్, చిక్క ప్రభాకర్, పద్మశాలి సంఘం చిక్క వెంకటేశం, కుమ్మరి సంఘం నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఓడ్రంగి సంఘం చిన్నోజు నరేంద్ర చారి, స్వర్ణకార సంఘం ఇటికాలా దేవేంద్ర స్వామి, బీఎస్పీ బట్టు రామచంద్రయ్య, బండారు రవివర్ధన్, బెండ శ్రీకాంత్, ఆటో జాక్ నాయకులు గోపరాజు గణేష్, గౌర్ల లక్ష్మణ్, శ్యామల శోభన్ బాబు, కొంచెం విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దేవేందర్, దుబ్బ రామకృష్ణ, మహేందర్, బిజెపి ఓబీసీ నాయకులు పట్నం కపిల్, మేడి కోటేష్, రమేష్ కోటి, పుట్ట రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం పోలీస్ స్టేషన్ మరియు ఇనుగుర్తి పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు

- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకాన్ ఐపీఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18**





మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకాన్, ఐపీఎస్ కేసముద్రం సర్కిల్, కేసముద్రం పోలీస్ స్టేషన్ మరియు ఇనుగుర్తి పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్‌లలో ఎస్పీ పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, భౌతిక వసతులు మరియు ప్రజలతో సంబంధాలపై ఎస్పీ సమీక్ష చేశారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజలను కలసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టసువ్యవస్థ కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్శనలో డిఎస్పీ తిరుపతి రావు, కేసముద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్, ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ తరుపున నాయకులు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



చొప్పదండి మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేకు నిరసనగా నేడు తెలంగాణ బీసీ బంద్ కు పిసిసి ఆదేశాల మేరకు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు స్వచ్ఛంధంగా బంద్ లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ల పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ దేవర ఆలయం లో దొంగతనం, మూడు రోజుల్లో దొంగలను పట్టుకున్న భీమారం పోలీసులు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18**





మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో 15-10-25 రోజున అర్ధ రాత్రి భీమారం గ్రామం లోని లక్ష్మీ దేవర ఆలయం లో గుర్తు తెలియని వ్యక్తులు గుడి తలుపు తాళం పగులగొట్టి 2తులాల బంగారం,2 కిలోల వెండి ఆభరణాలు దొంగలించుకొని వెళ్ళారని గుడి నిర్వకుడు అయిన అన్నవేన సారయ్య ఇచిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, ఇట్టి కేసు లో ఇద్దరు నింధుతులని పట్టుకుని వారి వద్ద నుంచి ఒక బంగారు ముక్కుపుడక 10 గ్రామ్స్, వెండి గొలుసులు-2 (29) గ్రమ్స్, వెండి ఆబరణాలను కరిగించిన ముద్ద (1.9 %ఎస్త్రం%), ఒక కవరులో గల చిల్లర పైసలను, నోట్లను మొత్తం నగధు 3610/- వారి వద్ద నుండి స్వాదినపరుచుకోవడం జరిగింధీ. నిధితులు ఇద్దరు అలవాటు పడిన నేరస్తులు. జల్సాలకు అలవాటు పడి చోరీ లకి పాల్పడినట్లు తెలిపినరు. వీరి పైన పలు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయి వున్నాయి. సీసీ కెమెరా ల ఆధారం గా అట్టి నిందితులను గుర్తించి పట్టుకుని దొంగ సొత్తుని రికవరి చేసి అనంతరం వారిని జుడీష్యల్ రిమాండ్ కి పంపడం జరిగింధీ. ఇట్టి కేసు లో చాకచక్యం గా వ్యవహరించిన శ్వేత ,ఎస్ ఐ భీమారం సంతోష్, ఎస్ ఐ శ్రీరాంపూర్, హెచ్ సి మల్లయ్య, పి సి లు కిరణ్, నసీర్ లను శ్రీరాంపూర్ సి ఐ వేణు చందర్ అభినందించారు. ఇట్టి కేసు ను తక్కువ సమయం లో ఛేదించిన పోలీస్ సిబ్బంధి కి ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపినరు. ఇట్టి కేసు లోని నిందితుల వివరాలు. 1)సిరి కొండ లక్ష్మణ్ %ం/శీ% సుందరయ్య , వయస్సు : 50 సం, కులం: గోల్డ్ స్మిత , వృత్తి కుల వృత్తి ని. సాగరవీది గోదావరి ఖని,జిల్లా . పెద్దపల్లి, 2)కాకట్ల కేశవ రెడ్డి %ం/శీ% రామ కృష్ణ రెడ్డి , వ: 49 సం//లు, కులము: రెడ్డి , వృత్తి కూలీ, ని: చున్నాల గ్రామం ,రాజురా తాలూకా,చంద్రపూర్ జిల్లా మహారాష్ట్ర.

# బీసీ రిజర్వేషన్లపై బిజెపి వైఖరి స్పష్టం చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**



బంద్ సందర్భంగా రాస్తారోకో నిర్వహించి, బిజెపి, బిఆర్ఎస్ కు చెందిన బీసీ నేతల హొటళ్ళు మునివేయించిన సిపిఐ నేతలు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వైఖరి స్పష్టం చేయకపోవడం దుర్మార్గమని, ఆ పార్టీని బీసీలు నమ్మవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. శనివారం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సందర్భంగా కరీంనగర్ లో సిపిఐ పార్టీ తెల్లవారుజామున బస్టాండ్ వద్ద బీసీ సంఘాలతో కలిసి బంద్ లో పాల్గొన్నదని, ఈ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగిందని, బీసీ సామాజిక వర్గానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ నాయకుల హొటళ్ళు బంద్ పాటించకపోవడంతో వాటిని మూసివేయించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.

# జగిత్యాల జెడ్పి డిప్యూటీ సిఈవో పి.నరేష్

- జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన

**జగిత్యాల అక్టోబర్ 18 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం రోజున పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించిన జెడ్పి డిప్యూటీ సిఈవో పల్లికొండ నరేష్

# అఖిల పక్షాల ఆధ్వర్యంలో బిసి బంద్ విజయవంతం..



**దామరచర్ల మండలం.**
**అక్టోబర్ 18.(జనసముద్రం న్యూస్):**

అఖిల పక్షాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్ అధ్యక్షతన బిసి బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఇట్టి సందర్భంగా రాష్ట్ర బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో విద్య మరియు ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంటే అగ్రవర్ణాలు అడ్డుకోవడం మరియు న్యాయవ్యవస్థ కూడా బీసీల పట్ల వ్యతిరేక తీర్పులను
ప్రదర్శిస్తున్నందుకు నిరసనగా బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో బీసీ సంఘాలు,సేవాలాల్ సేన,ఎంఆర్ పిఎస్,మాల మహానాడు మరియు కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్,సిపిఎం,సిపిఐ,టిడిపి, బిజెపి,డీఎస్పీ పార్టీల అఖిలపక్షాల ఆధ్వర్యంలో భారీగా తరలి తెల్లవారుజామున 5 గంటల నుండి విద్యాసంస్థలను,వ్యాపార వాణిజ్య సముదాయాల షాపులను,హెూటల్ లను,ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు,తహసీల్దార్,ఎంపీడీవో ఆఫీసులను ప్రశాంతంగా బందు చేయించి విజయవంతం చేశామన్నారు,వెంటనే పార్లమెంట్ లో బిసి బిల్లును ప్రవేశపెట్టి అమలు చేసి బిసి లకు న్యాయం చేయాలనీ అన్నారు,అనంతరం మండల కేంద్రంలోని నార్కట్ పల్లి టు అద్దంకి జాతీయ రహదారిపై అన్ని అఖిలపక్షాల ఆధ్వర్యంలో సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొర్ర నాగు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి,మాజీ ఎంపీపీ దిరావత్ నందిని రవితేజ,మాజీ సర్పంచ్ బంటు కిరణ్,సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్,సిపిఎం మండల పార్టీ అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొండారపు నాగేశ్వరరావు,బిజెపి పార్టీ మండల నాయకులు బయ్యా అరవింద్,డీఎస్పీ పార్టీ అధ్యక్షులు గద్దల సైదులు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా,ధీరావత్ మాన్య నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొండా లక్ష్మణ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలం వెంకన్న,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ మోహన్ నాయక్,ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ,మాల మహానాడు మండల అధ్యక్షులు బైరం
గురవయ్య,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ముదాసు,ఆకారపు గోపాల్,సిపిఎం పార్టీమహిళామండలి అధ్యక్షురాలు శాంతి,సిఐటియు జిల్లా నాయకులు బైరం దయానంద్,మండల కాంగ్రెస్నాయకులుధీరావత్నెహ్రూనాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు షైక్ ఘని,యూత్ కాంగ్రెస్ నాయకులు సిద్దు నాయక్,బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగాల వెంకటేశ్వర్లు గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు గాలం వేణు,సందాల క్రాంతి,మేడి సందీప్,ఎంఆర్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బల్గూరి పౌల్,ఎంఆర్ పిఎస్ మండల నాయకులు గద్దల సత్యం,తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ ఎండి సద్దాం,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రూపవత్ శివ చరణ్,టీవీ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్,కాంగ్రెస్ నాయకులు కుర్ర నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు గొడ్డేటి మధు,బీసీ యువజన సంఘంమండల అధ్యక్షులు యర్రమాద కుమార్,బీసీ సంఘంనాయకులు అతిథి వెంకన్న గౌడ్,దొంతగాని కృష్ణగౌడ్,సాయంనాగరాజు,ధనాలనాగరాజు, కాతోజు సోమయ్య మరియు అఖిలపక్ష పార్టీల నాయకులు,కార్యకర్తలు,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత - ఎంపీడీవో సుజాత

**- స్వచ్ఛత మన భవిష్యత్తు - ఎస్సై ప్రణయ్ కుమార్**
**- ఒంటిమిట్టలో సైకిల్ ర్యాలీ, స్వచ్ఛ ప్రతిజ్ఞతో సందేశం**






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18 :**

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రమైన గాలి అని థీమ్ తో శనివారం ఒంటిమిట్ట పంచాయతీ పరిధిలో ఘనంగా సైకిల్ ర్యాలీ మరియు స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.

పంచాయతీ సచివాలయం ప్రాంగణం నుంచే విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి స్వచ్ఛతకు సంకేతంగా సైకిల్ ర్యాలీకి నాంది పలికారు. 'స్వచ్ఛ ఆంధ్ర – మనందరి బాధ్యత', 'పరిశుభ్రతే పరమో ధర్మః', 'స్వచ్ఛత మన భవిష్యత్తు' అంటూ నినాదాలతో ఊరంతా మారుమ్రోగింది.

ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ః "స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత. ప్రభుత్వ పథకాల విజయానికి ప్రజల సహకారం అత్యవసరం. మన ఇల్లు, మన పల్లె, మన ఊరు పరిశుభ్రంగా ఉండేలా ప్రతివారూ కృషి చేయాలి. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా తగిన విధంగా వేరు చేసి ఇవ్వాలి. పరిశుభ్రతతో పాటు ప్రజలలో బాధ్యతా భావం పెంపొందించడమే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లక్ష్యం" అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు నిషేధించాలని పిలుపునిచ్చారు

ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ః "స్వచ్ఛతమన భవిష్యత్తు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి మూలం. చిన్న పిల్లల నుంచే స్వచ్ఛతపై అవగాహన పెంపొందించాలి. పోలీసులు కూడా పరిశుభ్రతకు తోడ్పాటు అందించేందుకు ప్రజలతో కలిసి పనిచేస్తారు" అని తెలిపారు.

ఎంఈఓ2 బ్రహ్మయ్య మాట్లాడుతూ ః "ఆరోగ్యానికి పరిశుభ్రమైన గాలి, శుభ్రమైన వాతావరణం తప్పనిసరి. పాఠశాలల నుంచే విద్యార్థులలో శుభ్రత సంస్కారంపెంపొందిస్తే భవిష్యత్తు తరం ఆరోగ్యంగా ఉంటుంది. పరిశుభ్రత అనే విలువను విద్యలో భాగం చేయడం మన బాధ్యత" అన్నారు.

ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ "సైకిల్ వాడకం పెంచాలి. వాహనాల వల్ల కాలుష్యం అధికమవుతోంది. సైకిల్ వాడకం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది, కాలుష్యం తగ్గుతుంది. పంచాయతీ స్థాయిలో సైకిల్ వాడకం ప్రోత్సహించడానికి ప్రచారం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.

స్వచ్ఛత అనేది అలవాటు కాదు, అది జీవన విధానం కావాలి. – అని ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత అన్నారు

**సైకిల్ ర్యాలీకి విద్యార్థుల ఉత్సాహం**

శ్రీ సాయి భారతి హైస్కూల్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని "స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ ఆంధ్ర", "మన ఊరు మన గౌరవం" అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవాలయం వెనుక భాగంలో స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులు, అధికారులు కలిసి స్వచ్ఛత పట్ల ప్రతిజ్ఞ చేసి, పర్యావరణ రక్షణలో భాగస్వాములమయ్యారు.

**విద్యార్థులకు అరటి పండ్ల పంపిణీ**

పట్టణ ప్రజల ముందు ఆదర్శంగా నిలుస్తూ, కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు అరటి పండ్లు పంచారు. ఇది విద్యార్థులలో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కత్తి సుజాత, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, శ్రీ సాయి భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య, ఏపీవో శివశంకర్ రెడ్డి, ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ శైలజ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పెంచాలి : యార్లగడ్డ







**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్**
**సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్18**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ పాఠశాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్నం భోజనం బాగుండటం లేదని,భోజనం నాణ్యత లేదని అన్నం తినలేక పోతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించన ఆయన మధ్యాహ్నం భోజన పథకం పరిశీలించి అన్నాన్ని రుచి చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే వంట ఏజెన్సీ మార్చి భోజనం నాణ్యత పెంచాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు కూర్చునేందుకు బల్లలు లేవని, భోజనం చేసేందుకు షెడ్డు కూడా లేదని ఈ సమస్యలను తన దృష్టికి తీసుకు రాకపోవడం పట్ల విద్యాశాఖ అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ వంట షెడ్ నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారని జిల్లా పరిషత్ అధికారులతో మాట్లాడి బెంచీలు, బల్లలు ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. పాఠశాలకు రంగులు వేసేందుకు అవసరమైతే తన సొంత నిధులు వెచ్చిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే వెంకట్రావ్, మొక్కలు నాటి పచ్చదనం పెంపొందిస్తూ, పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి నాయకులు గొడ్డళ్ల చిన్న రామారావు, కొల్లా ఆనంద్ కుమార్, సర్నాల బాలాజీ, గండికోట సీతయ్య సాంబూ, బిజెపి నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

# సీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని సిపిఐ డిమాండ్
# రాష్ట్ర బంద్‌కు ఎల్కతుర్తి మండలంలో పూర్తి మద్దతు



**జనసముద్రం న్యూస్ 18 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**

తెలంగాణలోబీసీలకు42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్‌కు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) మద్దతు ప్రకటించింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో బంద్ విజయవంతంగా సాగింది.

ఈ సందర్భంగా మండలంలోని అన్ని వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, వైన్ షాపులు, వివిధ రకాల దుకాణాలు మూసివేయబడ్డాయి.

**సిపిఐ నేతలు మాట్లాడుతూ..**

తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆగస్టు 31న ఆమోదించిన బిల్లును గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంచడం విచారకరమని పేర్కొన్నారు. ఈ బిల్లును వెంటనే ఆమోదించి కేంద్రానికి పంపి, కేంద్ర ప్రభుత్వం రాజ్యసభ,లోకసభల్లో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గవర్నర్ ఆమోదం లేకపోవడంతో హైకోర్టు ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% రిజర్వేషన్ పరిమితి కారణంగా ఎన్నికలు నిలిపివేయడం జరిగిందని, దీని వల్ల బీసీ వర్గాలు నష్టపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరు రాములు, కర్రే లక్ష్మయ్య, జిల్లా సమితి సభ్యులు మరి శ్రీనివాస్,సిపిఐమండలకార్యదర్శిశనిగరపు రాజకుమార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్, తండముండయ్య, వేముల కృష్ణకర్, హిమ్మజల పోశయ్య, మర్రి విజయ్, భాషిక, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి.



**మిర్యాలగూడ పట్టణం.అక్టోబర్ 18.(జనసముద్రం న్యూస్):**

సుమారుగా 65 ఏళ్ల వయసు పైబడిన గుర్తు తెలియని వృద్ధుడు గత కొంతకాలంగా మిర్యాలగూడ బస్టాండ్ చుట్టుప్రక్కల భిక్షాటన చేస్తూ గత నెల 7వ తేదిన అస్వస్థకు గురై అపస్మారక స్థితిలో పడి ఉండగా చుట్టుపక్కల వున్న వారు చూసి 108 అంబులెన్స్ వాహనంకి ఫోన్ చేసి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల అక్టోబర్ 14వ తారీకున మృతి చెందాడని 2వ పట్టణ ఎస్సై తెలిపారు,ఆ మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గల మార్చురీ గదిలోని ఫ్రీజర్ లో భద్రపరచడం జరిగిందని కావున అతనికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే ఈ క్రింది చరవాణి నెంబర్ కి తెలియజేయగలరని ఇతనికి సంబంధించిన ఎవరైనా బంధువులు ఉంటే మిర్యాలగూడ 2వ పట్టణ సీఐ చరవాణి నెంబరు
8712670150,ఎస్సై చరవాణి నెంబరు,9966498185 లకు సంప్రదించి సమాచారం అందించగలరని ప్రకటనలో తెలియచేసారు.

# బీసీ బంద్ కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..



**మిర్యాలగూడ పట్టణం.అక్టోబర్ 18.(జనసముద్రం న్యూస్):**

స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కోసం నిర్వహిస్తున్న బంద్ కు మద్దతుగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు,ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బంద్ ను విజయవంతం చేసామని బీసీ కులగణన చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టి పాస్ చేయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఎన్నికల ముందు కామారెడ్డి సభలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాహుల్ గాంధీ సమక్షంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారని ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం రిజర్వేషన్ ప్రకటించారని బీసీ రిజర్వేషన్‌కు ఓర్వలేని కొందరు అడ్డుపడుతున్నారని రిజర్వేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు,అలాగే వెనుకబడిన వర్గాల అభ్యున్నత కోసం ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.ఈ బంద్ కు మద్దతుగా వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు,కుల సంఘాల నాయకులకు,వ్యాపారస్థులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

# జీఎస్టీ అవగాహన ర్యాలీని నిర్వహించిన నూజివీడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జమీర్ మరియు అన్నపూర్ణ






**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 18**

చింతలపూడి పట్టణంలో శనివారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వాహనాలపై జీఎస్టీని తగ్గించటం జరిగిందని.
వినియోగదారులకు తగ్గిన జీఎస్టీ పై అవగాహన కల్పించేందుకు చింతలపూడిలో ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.
టౌన్ అధ్యక్షులు తాటి అప్పారావు సిట్లూరి ధర్మరాజు సొంగ ఏసు పాదం ,కర్లపూడి రాజా రత్నం ,నత్త రవి, శేషగిరి జనసేన నాయకులు సీతాల గాంధీ ,ఆకులు మధు కూటమి నాయకులు పాల్గొన్నారు
ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు.

# బ్యాంక్ అధికారులకు పెళ్లి శుభలేఖ లు అందజేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 18 :**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి పెళ్లి పత్రిక ను మాచర్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంజుల. వెంకటేశ్వర్లు, మాచర్ల బాబు, దొడ్డా చందు, చింతమళ్ళ అడవి రాముడు, నర్ల రాముడు, మాచర్ల పట్టణంలోని బ్యాంకు లలో పంచడం జరిగింది.

# కొవ్వూరుగూడెం గ్రామము లో ఎక్సైజ్ వారు దాడులు మహిళ పై కేసు నమోదు





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్18**

ఏలూరు . ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం కొవ్వూరుగూడెం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , కొవ్వూరు మరియమ్మ అను మహిళ వద్ద నుండి (1) లీటరు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది!

అలాగే చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని పలు మద్యం షాపులను మరియు ఒక రెస్టారెంట్ అండ్ బార్ లో ప్రభుత్వము ప్రవేశ పెట్టిన సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్స్ ను స్కాన్ చేసి సేల్ చేయవలసినదిగా మరియు ఎక్సైజ్ షాపు మరియు బార్ రూల్స్ లను తప్పనిసరిగా పాటించవలసినదిగా, సూచించడమైనది!

ఈ దాడులలోస్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. అబ్దుల్ఖలీల్,జె.జగ్గారావుమరియుసిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# నలంద విద్యానికేతన్ హై స్కూల్ నందు ముందస్తు దీపావళి సంబరాలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18**

లక్కిరెడ్డిపల్లి లోని స్థానిక నలంద హైస్కూల్ నందు దీపావళి పర్వదినం సందర్భంగా ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నరకాసురవధ అనంతరం ప్రజలు ఆనందంతో చేసుకునే సాంప్రదాయం అనాదిగా వస్తోందని దీనిని వయోభేదం లేకుండా చిన్న పెద్ద అనే తేడ లేకుండా కుటుంబమంతా కలసి చేసుకొనే గొప్ప పండుగ అని, క్రాకర్స్ కాల్చేటప్పుడు పొడవాటి ఊదుబత్తితో దూరంగా ఉండి కాల్చాలని, ఎక్కువ శబ్దం వచ్చేటటువంటి వాటిని కాకుండా, గ్రీన్ క్రాకర్స్ ఉపయోగించాలని చేతుల్లో పెట్టుకొని కాల్చవద్దని జాగ్రత్తలు తెలియజేశాడు మనం టీవీల్లో ప్రతి సంవత్సరం చిన్నపిల్లలు జాగ్రత్తగా కాల్చడం వలన



గాయాలు అవుతుండడం చూస్తుంటాం రాజా జాగ్రత్తగా కాల్చవద్దని పిల్లలను హెచ్చరించాడు దీపాలు వెలిగించి మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా దీపావళి పండుగను జరుపుకోవాలని తెలియచేశారు.అనంతరంవిద్యార్థులు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు టపాసులు కాల్చి ఒకరికి ఒకరు



ముందస్తుదీపావళిశుభాకాంక్షలుతెలియజేసుకున్నారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కెవి రమణ, ఎం రమణ ఉపాధ్యాయులు ప్రమీల,వాజిద,విజయలక్ష్మి.హసీనా, లక్ష్మి, సాయి మల్లికా, శబ్నం, వేణుగోపాల్ రెడ్డి,సురేఖ, షాహినా, రత్న భూషణం,, కాసిం, అంజాద్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత ఎలక్ట్రికల్స్ ఎం. లింగారెడ్డి ధర్మపత్ని లక్ష్మి సహకారంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, కారంపూడి, అక్టోబర్ 18**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో నిర్వహించే అన్న ప్రసాద భోజనాలకు కీర్తిశేషులు మేకపోతుల హనీమిరెడ్డి ధర్మపత్ని అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కి సహకరించిన వారు అన్నదాత ఎలక్ట్రికల్స్ మేకపోతుల వెంకటరెడ్డి ధర్మపత్ని వెంకట రామమ్మ కుమారుడు లింగారెడ్డి ధర్మపత్ని లక్ష్మి మనవళ్లు రేవంత్ రెడ్డి, వర్షిత్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు సహకరించారు, నారాయణ సేవ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి. రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, చింతల శారద, గుండా మహేశ్వరి, పల్లా పద్మ, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, గుండా కమల కుమారి, చింతా సుశీల, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆకలి రోజు 18 రోజులు చైతన్య యాత్రలు.

**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్ (జనసముద్రం,న్యూస్):అక్టోర్18**

1/10/025 తేది నుంచి 18/10/025 వరకు ప్రపంచ ఆహార దినోత్సవం. సందర్భంగా ఆహార భద్రత కోసం, ఆహార దినోత్సవం కార్యక్రమాన్ని ఆకలి రోజుగా ప్రపంచమంతట ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నము, కల్పించాలని ముసునూరు మండలం గ్రామపంచాయతీలలో సీడు విత్తన వ్యవసాయ కూలీలు, గ్రామ పంచాయతీల వారీగా పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ స్కూల్ స్లిప్పర్స్ మిడ్ డే మిల్స్ వర్కర్స్, సమావేశం చెక్కపల్లి గ్రామం లో ఏర్పాటు చేసుకొని. సర్వీస్ వర్కర్స్ ఐడి కార్డ్స్. ముసునూరు మండలం ఎంపీడీవో పల్లి ఏసుబాబు తో సర్వీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ అరవింద్ , ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మండల కోఆర్డినేటర్స్, నూజివీడు మండలం బి రంగా, బాపులపాడు మండలం బి రేఖ, చాట్రాయి మండలం ఏ అనూష, ముసునూరు మండలం బి జయశ్రీ పాల్గొనడం జరిగింది.

ఆహార దినోత్సవం కార్యక్రమం భాగంగా రేషన్ బియ్యం తప్ప మా ఇళ్లల్లో ఇంకేమీ ఉండవు.

ఇప్పుడున్న నిత్యవసర రేట్లు బట్టి మేము ఏమి కొనలేని పరిస్థితుల్లో ఉన్నాం నిత్యవసర ధరలు మేము కొనలేనంతగా పెరిగిపోతున్నాయి వంటనూనె అరవై రూపాయలు అన్న ఇప్పుడు 200 రూపాయలు అయింది, సబ్సిడీతో 400 కు వచ్చేది ఈరోజు 1 వంట గ్యాస్ కూడా కొనలేని పరిస్థితి నిత్యవసర రేట్లు భారీగా పెరగడం వల్ల ఈ మన జీవన స్థితి కారణంగా మాకు సరిపోయే సంపద పోవడమే. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు భూమిలేని కూలీలు గానే బతుకుతున్నాము స్వాతంత్రం రాకమందునండి నేటి వరకు తరతరాలుగా మేము కూలీలుగానే మిగిలిపోయాము ప్రభుత్వం పథకాల కోసం చేయి చాపి ఎదురుచూస్తున్నాను పనిచేసుకుందామనుకుంటే కూలి పని దొరకడమే గగనం అయిపోయింది అప్పుడప్పుడు దొరికిన కూలి మాత్రం ఎంత ఇస్తే అంతే తీసుకోవడం ఆఖరుకు ఉపాధి హామీ పథకంలో కూడా అతి తక్కువ వేతనాలతో అరకొర పని దొరుకుతుంది. పైగా నైపుణ్యత లేని కూలీలని ప్రభుత్వమే అంటే మా పనికి విలువ లేదా. నేర్చుకోకుండా అనుభవం లేకుండా వ్యవసాయ పనులు ఎవరైనా చేయగలరా? సాధ్యం కాదు మేము కూడా నైపుణ్యత కలవారము ఆ స్థాయిలోనే మా వేతనాలు నిర్ధారించాలి నెలలో 10-15 రోజులు పని దొరికితేఅది కూడా సంవత్సరంలో 5-6 నెలలు మాత్రమేమాకు పూట గడిచేది ఎలావైద్యం కోసము పిల్లల చదువులు అవసరాల కోసం అప్పులు చేస్తున్నాము అవి తీరేదెలా? కాబట్టి మాకు ఎప్పుడు పని ఉండాలి. ఆ పనికి తగ్గ వేతనాలు ఇచ్చారా చూడాలి. అన్నం తప్ప



ఎలాంటి పౌష్టికాహారం లేని మేము ఎలాంటి ఆహారం భద్రత లేని మేము ఆహార దినోత్సవం లో పాలు పంచుకోలేము. అక్టోబర్ 16న " ఆకలి రోజు " గా మా కష్టాలు మీకు తెలుపుకుంటున్నా ముతెలుపుకుంటున్నాము. మా బ్రతుకులకు స్థిరమైన భద్రత కోరుకుంటూ మా డిమాండ్లను మీ ముందు ఉంచుతున్నాము న్యాయం తప్పక చేస్తారని ఆశిస్తున్నాము.

( తక్షణమే తగు చర్యలు తీసుకొని మా సమస్యలు పరిష్కరిస్తారని మీ దృష్టికి తెలుపుతున్న మా డిమాండ్లు)

1 వ్యవసాయ రంగం మరియు దాని అనుబంధ రంగ కూలీలను నైపుణ్యత గల వర్కర్ల గానే గుర్తించాలి.

2 కనీస వేతనం ఎయిత్ పే కమిషన్ కనీస వేతనం రోజుకు ఆడ మగ సమానకూలి 920/? గా నిర్ధారించాలి.

3 ఉపాధి హామీ పథకంలో వేతనం 920? నిర్ణయించాలి.

4 ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలికి వ్యక్తిగత జాబ్ కార్డు ఇవ్వాలి ( కుటుంబానికి కాదు) ఒక్కొక్కరికి సంవత్సరానికి 200 పని దినాలుఉపాధి కల్పించాలి.

5 ఉపాధి హామీ పథకంలో సౌకర్యాలు కూలీల హక్కులు అవి కచ్చితంగా అమలు చేయాలి, ఈ మా హక్కులు కంపెనీ విత్తన సాగులో మరియు వ్యవసాయ రంగంలో కూడాఅమలుకు చర్యలు తీసుకోవాలి.

( ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల ముసునూరు మండలం ఏలూరు జిల్లా)

6 రైతుల ద్వారా విత్తనాలు పండించి అత్యధిక లాభాలు పండిస్తున్న కంపెనీలపై నియంత్రణ ఉండాలి, ఉపాధి హామీ పథకం వలె కూలీలకు హక్కులు వర్తింపజేయాలి రైతులకు ఇచ్చే ధరలో కూలి వేతనాలు 920? ఆ పైన లెక్క గట్టి చెల్లించాలి ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే కంపెనీలు ఒప్పందం పత్రం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

7 యంత్రాలు మరియు పురుగుమందుల వల్ల ప్రమాదాలు, మరణాలు జరగకుండా కంపెనీలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి ఒకవేళ ఏదైనా జరిగితే కంపెనీలో బాధ్యత వహించాలి.

8 దాదాపుగా కూలీలందరూ తీర్చుకోలేనంతగా అప్పులు పాలయ్యారు దీన్ని నివారించడానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధికి తగిన ఏర్పాట్లు చేయాలి.

9 వ్యవసాయ కూలీలకు పథకాలు తప్ప చట్టబద్ధమైన ఎలాంటి సాంఘిక భద్రత లేదు " అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత కోడు "చట్టం అమలు చేస్తూ స్టేట్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

10 వృద్ధాప్య పెన్షన్ కాకుండా 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ ఫంక్షన్ నెలకు 5000/ తగ్గకుండా ఇవ్వాలి.

11 మహిళలకు ప్రసూతి ప్రయోజనం చట్టం ప్రకారం 6 నెలలపాటు 10000/ రూపాయలు చెప్పిన ఇవ్వాలి.

12 సొంత ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి.

13 దేశ పౌరులుగా సమానత్వము ఆత్మ గౌరవం కాపాడుకోవడానికి తరతరాలుగా కూలి బ్రతుకు నుండి మేము విముక్తి పొందడానికి స్థిర జీవనోపాధిని పొందడానికి భూమి లేని ప్రతి గ్రామీణ కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇచ్చి సాగు యోగ్యముగా,అభివృద్ధి చేసి సాగునీటి,సౌకర్యం కల్పించాలి.

14 ఐదు ప్రధాన వైద్య ప్రయోజనాలతో మమ్మల్ని ఈఎస్ఐ లింక్ చేయాలి

15 అంగవైకల్యానికి మరణానికి నష్టపరిహారం కనీసం 5,00,000 /- ఇవ్వాలి

# ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు దీపావళి సంబరాలు.






**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్ (జనసముద్రం,న్యూస్):అక్టోర్18**

శనివారం సాయంత్రం ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు దీపావళి పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేక్ ఇమామ్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మతాల యొక్క విశిష్టతను తెలియజేస్తూ అన్ని ముఖ్య పండుగలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందుగా కార్యక్రమంలో నరకాసుర వధ ను నిర్వహించామని అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థులు ప్రమిదలతో దీపాలు వెలిగించారని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు కాకర పోవొత్తులు చిచ్చుగొడ్లు వెలిగించి పండుగను ఘనంగా నిర్వహించినట్లు తెలియజేశారు.

కార్యక్రమంలో షేక్ జాకీర సుల్తానా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాణాసంచా దుకాణాలు తనిఖీ చేస్తున్న అధికారులు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమలలో ఏర్పాటు చేస్తున్న పలు బాణాసంచా దుకాణాలను మండల రెవెన్యూ అధికారులు, పోలీస్ డిపార్ట్మెంట్ , ఎలక్ట్రికల్ అధికారులు సంయుక్తంగా శనివారం తనిఖీలు నిర్వహించారు.దుకాణాల యజమానులను హెచ్చరించి తగు జాగ్రత్తలు,సూచనలు చేశారు. ముందుగా అధికారులు లైసెన్స్ తనిఖీచేసిదుకాణాల ఏర్పాటుకు అధికారులు అనువైన ప్రదేశాలను సూచించారు.

ప్రతి ఒక్కరు ఫైర్ సేఫ్టీ అధికారులు ఆదేశించినట్లు ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆదివారం దుకాణాలు ఏర్పాటు చేసుకునే మంగళవారం దుకాణాలు తీసివేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమడోలు ఎస్ ఎఫ్ ఓ .రవికుమార్ సిబ్బంది, పోలీసులు , మండల రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.

# మార్మోగిన గోవింద నామస్మరణ. కిటకిటలాడిన శ్రీవారి క్షేత్రం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి కి ప్రీతికరమైన రోజు కావడం వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు, నిత్య అన్నదాన విభాగాలు భక్తులతో పోటెత్తాయి. స్వామివారి నిత్య కళ్యాణం లో 77 జంటలు పాల్గొన్నారు. క్యూ లైన్లో వేచి ఉన్న భక్తులకి మంచినీళ్ల అందజేశారు .భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. సాయంత్రం వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఆలయ ఇంజనీరింగ్ విభాగం అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# బిసి బంద్ కు మద్దతుగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ బిసి నాయకులు..



**మిర్యాలగూడ పట్టణం.అక్టోబర్ 18.(జనసముద్రం న్యూస్):**

బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొని పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి సుమారు 300 బైక్ లతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు,అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపు మేరకు మరియు బీసీ సంఘాలకు మద్దతుగా బంద్ కార్యక్రమం నిర్వహించామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇచ్చే విధంగా వెంటనే పార్లమెంట్ లో ఆమోదం తెలిపి బీసీలకు న్యాయం చేయాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అన్న బీమోజు నాగార్జున చారి,జెర్రిపోతుల రాములు గౌడ్,పెద్ది శ్రీనివాస్ గౌడ్,కట్ట మల్లేష్ గౌడ్,మగ్ధుం,ఇలియాస్,పిన్న బోయిన శ్రీనివాస్ యాదవ్,జక్క నాగేశ్వరరావు,వజ్రం,ఐల వెంకన్న,భీమ్లా నాయక్,దుర్గాప్రసాద్,ద్రైద వెంకటేష్,బల్లం అయోధ్య,అంజన్ రాజు,వీర నాయక్,ప్రకాష్ నాయక్,ఎండి షోయబ్,నాగభూషణం,రవి నాయక్,గంగులబిక్షం,చిట్టిపోలువెంకటేశ్వర్లు, బాలాశ్రీనివాస్,తిరందాసు విష్ణు,కోలా రామస్వామి,సత్యనారాయణ,ఈశ్వర చారి,పోలు నాగార్జున, సంతోష్ రెడ్డి,పందిరి వేణు,పట్టాభి,బంటు నాగయ్య,దుర్గయ్య,శ్రావణ్ రెడ్డి,మొండి కత్తి లింగయ్య,ఎర్ర శీను,యాదగిరి రెడ్డి,నరేష్,అంజి,ఎలుగుబెల్లి నాగరాజు,గయాస్ భాయ్,నాగరాజు,బాల శ్రీనివాస్,అరుణ్, శ్రీనివాస్,వినోద్ నాయక్,సంతోష్ రెడ్డి,దోనేటి సైదులు,వెంకటరామయ్య,జిడిఆర్ జానీ,కొర్ర పిడత లింగరాజు,బోయ సైదులు,శ్రీను,నాగవెల్లి యాదగిరి మరియు బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిన మండల అధికారులు



**జనసముద్రం న్యూస్, వెల్దుర్తి, అక్టోబర్ 18**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మండల అధికారులు శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు బస్టాండ్ సెంటర్లో స్కూల్ విద్యార్థులచే కలిసి మానవహారం నిర్వహించి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమలకు ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడో..?



గుడి సెంటర్ వద్ద ట్రాఫిక్ కష్టాలు.



అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల ట్రాఫిక్ సమస్య రోజురోజుకు ఎక్కువవుతోంది.చిన్నవెంకన్న ఆలయానికివచ్చే భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడంలేదు .శనివారం వచ్చిందంటే స్థానిక గుడిసెంటర్ లో స్థానికులతో పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు, కార్లు తదితర వాహనాలు రోడ్డుపై అడ్డదిడ్డంగా వెళుతుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. గుడిసెంటర్ వచ్చేసరికి లారీలు కటింగ్ తిరగలేని పరిస్థితి ఏర్పడింది.ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోకపోవటం గమనార్హం. శని ఆదివారాలు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని భారీ వాహనాలు వేరే మార్గంలో మళ్ళించాలని స్థానికులు, భక్తులు వాపోతున్నారు. రోడ్ల కు మార్కింగ్ పెట్టి 10 నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు ఇప్పుడైనా రోడ్డు సమస్య ను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని గ్రామస్తులు ,భక్తులు కోరుతున్నారు.

# అన్నా క్యాంటీన్ నిర్వహణకు లక్ష్మీప్రసాద్ రెడ్డి కి మూడు లక్షల విరాళం

## దాతృత్వాన్ని చాటుకున్న స్కండియా సివికన్ డైరెక్టర్



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18**

అన్నమయ్య జిల్లా,రాయచోటి నందు రాష్ట్ర రవాణా,యువజన క్రీడల శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు రాయచోటి నియోజకవర్గం లో గల రెండు "అన్నా క్యాంటీన్ల" ల నిర్వహణ కు గాను 3లక్షల రూపాయలను రాయచోటి నియోజకవర్గానికి చెందిన స్కాండియా సివికన్ డైరెక్టర్ డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అన్నా క్యాంటీన్ యాజమాన్యానికి విరాళంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

# చవాకుల, కుంపటి వారి నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18**

రాయచోటి పట్టణం ప్రీతం కళ్యాణ మండపంలో శనివారం రోజు జరిగిన రాయచోటి మండలం చెన్నముక్కపల్లె వాస్తవ్యులు చవాకుల వెంకటరమణ కుమారుడు వెంకటేశ్వర్లు - రేవతి సుండుపల్లి మండలం పత్తివాండ్లపల్లె వాస్తవ్యులు కుంపటి ప్రసాద్ కుమార్తె ల వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాజీ జెడ్పిటీసి నాగ సుబ్బారెడ్డిని పరామర్శించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18**

శనివారం రోజు మధ్యాహ్నం రామాపురం మండలం, హసనాపురం గ్రామం, ఎర్రంగివాండ్లపల్లెలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు మరియు మాజీ జడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పిన నియోజకవర్గ టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ... ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# వైద్యవిద్యను పేద విద్యార్థులకు దూరం చేయడానికి చంద్రబాబు కుట్ర..

- కూటమి కుట్రలకు చెక్ - కోటి సంతకాల రచ్చబండ రణభేరి..
- కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటాను అందరం కలిసి పార్టీని పటిష్టం చేద్దాం
- వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి





**రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18**

కూటమి ప్రభుత్వం మెడికల్ విద్యను కార్పొరేట్ హస్తాలకుఅప్పగించేకుట్రలో భాగంగా పనిచేస్తోందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం రామాపురం మండలం లోని బండపల్లె, కుమ్మరపల్లె గ్రామాల ప్రజలు,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ పేరుతో ప్రజా ఆస్తులను దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వనరులు, భూములు, మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వానివే నని,లాభం మాత్రం ప్రైవేటుకు - ఇదెక్కడి నీతినిబంధన? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి పేద కుటుంబానికి వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఇప్పుడు బినామీల హస్తాల్లోకి జారే ప్రమాదంలో ఉన్నాయన్నారు. పిపిపి విధానం పేరుతో మెడికల్ విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కూటమిప్రభుత్వంకుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇది సాధారణ విద్యార్థులకు వైద్య విద్యనుపూర్తిగాదూరం చేసే నిర్ణయంగా పేర్కొన్నారు.

ఎన్నికల ముందు మాయమాటలతో ప్రజలను కూటమిపార్టీలు మభ్యపెట్టారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, వాగ్దానాలు విస్మరించారన్నారు. జగన్ హయాంలో ప్రజల జీవితాలను తాకినసంక్షేమపథకాలనుఅమలుచేయడంలేదన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయికీ రూపం ఇవ్వలేదన్నారు.చదువు పూర్తయిన యువత పెద్ద ఆశలతో ఓటు వేసారు... కానీ కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును ,ఆశలను అడియాశలును చేస్తోందన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ1500/- ఇస్తామన్నారు.కానీ ఇప్పటికీ ఆ హామీ ఎక్కడా కనిపించదు. పత్రికల్లో లేదు, బడ్జెట్లలో లేదన్నారు.మహిళల విశ్వాసాన్ని వంచించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు.ఈ ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు.

వికలాంగుల పెన్షన్లలో కూడా సదరం పేరుతో కోతలు వేస్తుండడం అన్యాయమన్నారు

రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత గల కూటమి ప్రభుత్వం రైతుల బాధలను, కష్టాలను పట్టించు కోవడం లేదన్నారు. ఎన్నికల హామీ మేరకు రైతు భరోసాను అందించడం లేదన్నారు. మొదటి ఏడాదిరైతు భరోసాను ఎగుర కొట్టారన్నారు.టమాట, కర్బుజా, దోస తదితర ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టాలను మూటకట్టుకుంటు న్నారన్నారు. జగన్ హయాంలో ఉచిత పంటల బీమా పథకంఅమలు లో ఉంటే ఆ పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు.

ఇప్పుడు రైతులు ప్రీమియాన్ని చెల్లించాల్సిన పరిస్థితులును తీసుకువచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఒక్క రామాపురం మండలానికే ఇన్ పుట్ సబ్సిడీ ల రూపంలో రూ 50 కోట్లు రైతులకు అందించామని ఆయన గుర్తుచేశారు.కాలేటి వాగు ప్రాజెక్ట్ పనులు పూర్తయితే వెలిగల్లు వాటర్ ద్వారా రామాపురం మండలంలోని అన్ని గ్రామాలకు కాలువల ద్వారా నీరు అందించాలన్నదే తన కల అని అన్నారు.

ఆరోగ్యశ్రీపథకాన్నిబీమాకంపెనీలకు అప్పచెప్పుచుండ డంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కలలు కన్న రోగులకు నాణ్యమైన ఉచితవైద్యం అందదేమోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులలో కంటి వెలుగు పథకం క్రింద ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కళ్ళద్దాల పంపిణీ కి కూటమి ప్రభుత్వం మంగళంపాడిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలును ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సమ్మె చేస్తున్నారన్నారు. మొన్న ఎం ఎల్ హెచ్ పి లు సమ్మె చేశారన్నారు.వైద్యశాఖతో పాటు ఇతర శాఖలలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తూన్నా రన్నారు. విద్యుత్ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారన్నారు.

ఉద్యోగులకురావాల్సిన డిఏ లును విడుదల చేయడం లేదన్నారు.సచివాలయ ఉద్యోగులు నిరసన బాట పట్టారన్నారు. వైఎస్ఆర్ సిపి హయాంలో ఒక్క రాయచోటి నియోజక వర్గంలో 20 వేల పక్కా గృహాలను మంజూరు,95 జగనన్న కాలనీలను నిర్మింపచేసామని,ఈ కూటమి పాలనలో ఒక్క పక్కా గృహం కూడా మంజూరు కాలేద న్నారు.

కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తోడుంటానని శ్రీకాంత్ రెడ్డి భరోసా నిచ్చారు. జగన్ 2.0 లో కార్యకర్తలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.

ఒక సంతకం, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుందన్న నమ్మకంతో కోటి సంతకాల ఉద్యమానికి విశేష స్పందన లభిస్తోంది .అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, రైతులు, నిరుద్యోగయువతఈఉద్యమంలోతమభాగస్వామ్యాన్ని చాటుకుంటున్నారు.ఈ ఉద్యమం వైఎస్సార్‌సీపీదే కాదనిప్రజల గొంతుక అని ,మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించు కునేంతవరకు ఈ పోరాటం ఆగదని శ్రీకాంత్ రెడ్డి స్పటం చేసారు

రచ్చబండ కార్యక్రమాల సందర్భంగా గ్రామాల ప్రజలతోనూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోనూ శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయంగామమేకమయ్యారు. పేరుపేరునా పలకరిస్తూ, వారి అభిప్రాయాలను ఆప్యాయంగా ఆలకించారు.

ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రమణ,మాజీ సర్పంచ్ సదిపిరాళ్ళ రామ్ బసిరెడ్డి, నాయకులు అమరనాథ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణ, గొర్ల శంకర్ రెడ్డి, గొర్ల రాజశేఖర్ రెడ్డి, గొర్ల రాజీవ్ రెడ్డి, రాష్ట్ర యూత్ సూరం వెంకట సుబ్బారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సగినాల శివ శంకర్, వేంపల్లి భాషా,సహదేవ రెడ్డి,రెడ్డప్ప రెడ్డి,జయరామరెడ్డి,వైరాజారెడ్డి, మోహన్ రెడ్డి,కొండా రంగా రెడ్డి, రఘునాథ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, భరత్‌రెడ్డి,వేదాంత రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి,బసయ్య,రెడ్డయ, లక్ష్మయ్య, బాదుల్లా, చెంచిరెడ్డి, షఫీ, జనార్ధన్ రెడ్డి,రెడ్డప్ప రెడ్డి , చలామారెడ్డి,కోటిరెడ్డి, యాదవ్ జయరామ,చెల్లు కిట్టయ్య ,రెడ్డయ్య, చంద్ర, హుస్సేన్ బాషా, జమాల్, జాఫర్,మస్తాన్, సన,నూర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్ కు బీజేపీ పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేనియెడల రాష్ట్ర ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేనప్పుడు తప్పుడు హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారని తెలిపారు బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనాభాపరంగా ఉన్న బిసి ఎమ్మెల్యేలకు కనీసం 9 మందికి మంత్రులుగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య, గుండెటి శివశంకర్ మాజీ ఎంపిటిసి తోట కోటేష్, మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, బిసి నాయకులు చీకట్ల లచయ్య మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, చల్ల అనూష్, సమరసింహారెడ్డి, రాజేందర్, దుశాంత రెడ్డి రాపెల్లి శ్రీనివాస్ జక్కుల అంజయ్య కాయిత సాయి తాల్లపెల్లి రవి, గుంటి ఐలయ్య, పలోజీ వెంకటరమణ తమ్ముడి రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగం కల్పించిన హక్కులను రాజకీయం చేయద్దు.

**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:అక్టోబర్ 18:**

బీసీ రిజర్వేషన్స్ కు వ్యతిరేకంగా కొందరు వ్యక్తులు బీసీల హక్కులను కాలరాసే విధంగా హైకోర్టులో పిటిషన్ వేసి స్టే వచ్చేలా చేశారని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సంఘాల నాయకుల పిలుపుతోశనివారంనిర్వహించిన బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐక్య బీసీ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 % చట్టసభల్లో సముచిత స్థానాన్ని కల్పించాలన్నారు. పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బీసీ లకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఎంతో ముందు చూపు రాజ్యాంగంలో మెజారిటీ ప్రజలకు న్యాయం చేయాలని రిజర్వేషన్స్ కల్పిస్తే కొందరు అడ్డు పడటం అన్యాయమని వివరించారు. కాగా, పట్టణంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రమణ మూర్తి, ఎస్సై సురేష్ లు బందోబస్త్ నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆరీఫ్,



అశోక్, బియ్యాల తిరుపతి,బీజేపీ నాయకులు ముత్తే సత్తయ్య,బీ ఆర్ ఎస్ నాయకులు పాదం శ్రీనివాస్, అంకతి రమేష్, బీసీ ప్రజాసంఘాల కన్వీనర్ కళ్యాణం రవి, కుల సంఘాల నాయకులు అంకతి కిషన్,మాజీ రైతు సమితి అధ్యక్షులు చుంచు తిరుపతి,అంబేద్కర్ సంఘం నాయకులు చిప్పకుర్తి నారాయణ, తొగరి రాజు, మాలం చిన్నయ్య, పెద్ద మొత్తంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.18) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి ఐక్యవేదిక పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు ధర్నాలో పాల్గొని నైతిక మద్దతు తెలియజేసినబిఆర్ఎస్పార్టీ నాయకులు,కార్యకర్తలు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పోరాటం చేస్తుంటే అడ్డుపడుతున్నది ఎవరు.దీనికి ఇబ్బంది పడుతున్నది ఎవరు అని తాము తెలంగాణవాదులుగాఅడగదలచుకున్నామన్నారు. ధర్నా కార్యక్రమం నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం 42 శాతం రిజర్వేషన్ వచ్చినదాన్ని కాకుండా చేస్తున్న వారు ఎవరో తేలాలనే ఉద్దేశంతో అఖిలపక్షాలు మరియు బీసీ నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు ధర్నా నిరసన తెలియజేయడం జరిగిందన్నారు.మరి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఎవరికీ ఇబ్బంది కలుగుతుందో తెలియడం లేదన్నారు.తమకు ఎవరి మీద ఏ పార్టీ మీద కక్ష కాదన్నారు.తాము రాజ్యాధికారం కావాలని అడుగుతున్నాం తప్ప ఎవరిమీద కక్ష లేదని తెలియజేశారు.నిజంగా బీసీలకు 42 శాతం



రిజర్వేషన్ ఇవ్వాలని బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉంటే పెద్ద కష్టమేమీ కాదని,కానీ బీసీలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తూ,ఎలక్షన్లకు వెళ్లి బీసీల ఓట్లు వేయించుకుందామని చూస్తున్నారని అన్నారు.దాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,గోరుకంటి బాలచందర్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ సర్పంచ్లు తలబోయినగణేష్యాదవ్,సంకూరినాగరాజు,మండల గొర్రెల మేకల పెంపకదారుల సంఘం అధ్యక్షులు సోమ రమేష్ కుర్మ,మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంజాల బాలరాజు గౌడ్,బీసీ సంఘం నాయకులు సుర్వి జంగయ్య గౌడ్,నాయకులు మంచాల నరహరి,దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి,దేవరకొండ శ్రీనివాస్,మాధురి జంగయ్య,కాటమయ్య గౌడ్,పచ్చిమట్ల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో బీసీ జేఏసీ బంద్ విజయవంతం




**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18.**

స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా కూడా బీసీలు రాజకీయంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా, అభివృద్ధి పరంగా, హక్కుల పరంగా వెనుకబడి ఉన్నారు అలాంటి బీసీలకు రాష్ట్రంలో 42% రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల బీసీ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలు, వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, పెట్రోల్ బంకులు బందు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్,
చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శి చల్పూరి విష్ణుమాచారి, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మార్క రాజ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు గడిపే మల్లికార్జున్, కార్యదర్శి గంగుల లింగం, ఆయా గ్రామాల అధ్యక్షులు సిరవేణి సంపత్, పెసరి శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, బరిగెల సదానందం, కూన తిరుపతి, గందె సాయి కృష్ణ, సుధగోని రాజు, బింగి రాజశేఖర్, శ్రీరాముల రాజు, దంచునోజు చంద్రశేఖర్, పెసర మొగిలి, ముసాపూరి సంపత్ బీసీ నాయకులు పెసరి శ్రీనివాస్, మౌరపు ఆంజనేయులు, బొమ్మగాని కృష్ణ, చిట్టంపల్లి మహేందర్, నాంపల్లి సురేష్, కంది రమేష్, శ్రీమూర్తి శ్రీనివాస్, బొల్లబత్తిని శ్రీకాంత్, గైని తిరుపతి, కక్కర్ల వెంకటేశ్వర్లు, నునుగొప్పల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు




# కెసిపి ఫ్యాక్టరీ మైన్స్ వెళ్ళే దారిలోని కాలువలో పూడికతీత





**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 18**

పల్నాటి పులి, డైనమిక్ లీడర్ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని పదో వార్డ్ లోని, 63వ బూత్ పరిధిలో కెసిపి మైన్స్ కి వెళ్లే దారిలో గల సైడ్ కాలువలలో పూడిక తీత, గడ్డి తొలగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది,
ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ జానీ భాష , కెసిపి వారు వార్డులోని మహిళా నాయకురాలు వేముల మంగమ్మ , మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# బాపట్ల ఎమ్మెల్యే కి జూలకంటి వారి కళ్యాణ శుభలేఖ అందజేసిన యెనుముల కేశవరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 18 :**

బాపట్ల ఎమ్మెల్యే కి పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి మ్యారేజ్ ఇన్విటేషన్ ని మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి అందజేశారు.

# పచ్చని చెట్లు ... ప్రగతికి మెట్లు. -స్వర్ణాంధ్రప్రదేశ్ -స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్.



**కుందుర్పి, అక్టోబర్,18, జనసముద్రం న్యూస్:**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం కుందుర్పి గ్రామంలోలి స్వచ్ఛఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎయిర్ (స్వచ్ఛమైన గాలి)అనే కార్యక్రమంలో భాగంగా పర్యావరణాన్ని పరిశుభ్రతను పాటిస్తూ కాలుష్య నివారణ కొరకు మొక్కలను నాటారు. అదేవిధంగా కాలుష్య నివారణ కొరకు ఒక నెలలో ఒకరోజు వాహనరహితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామి ఏపీడీ రమేష్ నాయక్ , ఎంపిడిఓ , మాధవి జూనియర్ కళాశాల ,ఇన్చార్జి ప్రిన్సిపాల్, వసికెరప్ప, సర్పంచ్ , మారుతీశ్వరి ,యన్, ఏస్ ,ఏస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ,ఉమా మహేశ్వర స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్, నాగేంద్ర ఉపాధిహామీ, ఎపీఓ ,మురళి పంచాయితి కార్యదర్శి, యల్లక్క అధ్యాపక సిబ్బంది, సచివాలయం సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో వామపక్షాలు, కాంగ్రెస్, బిఆర్ఎస్ బంద్ విజయవంతం



**జనసముద్రం న్యూస్ 18 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో వామపక్ష పార్టీలు కాంగ్రెస్, టి ఆర్ ఎస్, సిపిఐ, పార్టీల నాయకులు కార్యకర్తలు బీసీ నాయకులు సంఘాల నేతలు సంపూర్ణ స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని వాణిజ్య వ్యాపార సంస్థలు పెట్రోల్ బంకులు వైన్ షాపులు విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేయాలని నేతలు కోరారు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్న కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాలని బిసిల ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం,బిసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన డిండి బంద్





**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో శనివారం అఖిలపక్షం పార్టీల మద్దతుతో బిసి జేఏసీ నేతృత్వంలో బందు పాటించారు.మండల కేంద్రంలోని జాతీయ రహదారిలో నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించి,అఖిలపక్షం పార్టీలు కాంగ్రెస్,బీఆర్ఎస్,సిపిఐ, ఎమ్మార్పీఎస్,బిసి సంఘాల జేఏసీ స్వచ్ఛంద సంస్థల నేతృత్వంలో బంద్ నిర్వహించడం జరిగింది.
బిసిలకు 42%శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు జరగాలని కోరుతూ తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బందు పిలుపు మేరకు డిండిలో వ్యాపార, వాణిజ్య సంస్థలతో పాటుగా స్కూళ్లు,కాలేజీలు,బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు బందు పాటించి సంఘీభావం తెలిపారు.
మండలకేంద్రంలోని పురవీధుల్లో అఖిలపక్షం నాయకులు బిసిలకు 42%శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని గొంతెత్తి నినదించారు.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా బందు నిర్వహించుకొనెల ఎస్సై బాలకృష్ణ సిబ్బందితో బందోబస్తు నిర్వహిచారు.




sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram